**వార్తాప్రభ - పంచాంగం**

**19-10-2024 శనివారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : విదియ 09.49 వరకు

నక్షత్రం : భరణి 10.46 వరకు

వర్జ్యం : 1.29 నుండి 06.57 వరకు

దుర్ముహూర్తం : 06 :01 నుండి 07.33 వరకు

రాహుకాలం : 09.06 నుండి 10.33 వరకు

మంచి సమయం : 06.30 నుండి 07.56 వరకు

సూర్యోదయం : 5.57 కి

సూర్యాస్తమయం : 5.39 కి

# ప్రత్యేక వైద్య నిపుణులుతో ఉచిత మెగా వైద్యశిబిరం

**విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో విజయ వాడ పట్టణ పరిధిలోని వాంబేకాలనీలో ఇటీవల వరదల ప్రభావానికి గురై వివిధ అనారోగ్య పరి స్థితులు ఏర్పడిన దృష్ట్యా ఈ నెల 19 వ తేదీ శనివారం ఉదయం 9 గం నుండి 5 గం వరకు స్పెషలిస్ట్ డాక్టర్లతో ఉచిత మెగా ప్రత్యేక వైద్య శిబిరం పట్టణ ఆరోగ్య కేంద్రం,వాంబే కాలనీ GXL - G . block., నందు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిబిరం నందు గుండె వ్యాధుల,ప్రసూతి వైద్య , పిల్లలు వైద్య నిపుణలతో పాటు సాధారణ వ్యాధుల నిపుణులు,ఎముకలు వ్యాధి నివారణ నిపుణులు, తదితర ప్రత్యేక వైద్య నిపుణులు సేవలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా ఉచిత రక్త పరీక్షలు చేసి వైద్య నిపుణులు సలహా మేరకు ఉచితంగా మందులు అందించబడునని సంబంధిత న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు తెలపడం జరిగినది. ఈ అవకాశంను వాంబే కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

# శ్రీశ్రీ కళావేదిక కళాజాతాకు చింతలగరువు పాఠశాల హెచ్ యం మరియు విద్యార్థులు



**పోడూరు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి 28 ప్రపంచ రికార్డులను సాధించిన సాంస్కతిక సామాజికసేవా సంస్థ శ్రీ కళావేదిక ద్వారా డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అధ్వర్యంలో ఈనెల 19, 20 తేదీలలో ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెంలో బుద్దాల కన్వెన్షన్ హాలు నందు నిర్విరామంగా 24 గంటల పాటు జరిగే 'ప్రపంచ తెలుగు సాహితీ కళాజాత' కార్యక్రమానికి పాల్గొనేందుకు పోడూరు మండలం చింతల గరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయుడు, తెలుగు కవి, రచయిత, కొల్లాబత్తుల సూర్య కుమార్ కు ఆహ్వానం అందిందని,ఈయనతో పాటుగా పాఠశాల విద్యార్థినులు రాపాక అమృత వర్షిణి, గుడాల టాబు శ్రీలక్ష్మి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గోనున్నారని ఆయన తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సాహితీ యజ్ఞంలో పాల్గోనేందుకు తనను,తమ పాఠశాల విద్యార్థులను భాగస్వామిగా చేసినందుకు శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కమిటీ అద్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం, జాతీయ కమిటి కన్వీనర్ కొల్లి రమావతి మరియు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జ్యోతుల నెహ్రూకు వెండి కిరీటం,వెండి దండ బహుకరించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జన్మదిన సందర్భంగా జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ జనసేన పార్టీ నాయకులు, అనుచరులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కేక్ కట్ చేయించి వెండి కిరీటం,వెండి దండ, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో మేడిబోయిన శ్రీను,సూరంపాలెం బాలు,ఎల్లపు దొరబాబు,మాదారపు వీరబాబు,ఉలిసి ఐరాజు,మరిసే రామకృష్ణ,గంధం ప్రభాకర్,కుంచే కోటి,కర్ణాకుల సూరిబాబు,కాయల మణికంఠ,పాలెం బాబీ, గోకేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు లక్ష్య స్కూల్ విద్యార్థులు ఎంపిక

- చదువుతోపాటు ఆటలో రాణిస్తున్న లక్ష్య స్కూల్ విద్యార్థులు



**కోదూరు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** గురువారం 17/10/2024 విజయ వాడ పడమటలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరిగిన అండర్ 14 బాలుర వాలీబాల్ విభాగంలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి వెళ్ళుటకు ఎంపిక జరిగాయి. వీటిని SGFI (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) వారు ఈ వాలీబాల్ సెలక్షన్స్ను నిర్వహించారు. ఈ వాలీబాల్ సెలక్షన్స్ లో లక్ష్య స్కూల్ విద్యార్థులైన పి అయ్యప్ప మరియు పి దానియేల్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక చేయబడ్డారు. నవంబర్ నెలలో 9వ తారీకు నుంచి 12 వ తారీకు వరకు జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో వీరి ఇరువురు విజయనగరం జిల్లా భోగాపురం లో పాల్గొంటారు. ఇంత చక్కటి ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను లక్ష్య స్కూల్ కరస్పాండెంట్ విస్సంశెట్టి శివ నాగరాజు గారు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శొంఠి గంగాధరరావు మరియు ఉపాధ్యాయుల బృందం సెలెక్ట్ అయిన విద్యార్థుల్ని అభినందించారు.

# జనసందోహం మధ్య ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుక

- వెల్లువలా తరలి వచ్చిన ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు
- రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు



**కాకినాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ 73వ పుట్టినరోజు వేడుకలను ఆయన తనయుడు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వచ్చిన ప్రతి ఒక్కరూ నెహ్రూ జిందాబాద్ , నెహ్రూ నాయకత్వం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అలాగే తనకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన తీరును చూసి నెహ్రూలో ఉన్న నాయకత్వ లక్షణాలు ప్రతి వారిని కట్టి పడేసింది కొంత మంది అయితే మెట్టలో ఇటువంటి నాయకుడు ఉండటం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ తనయుడు నవీన్, మనవడు అనీష్ నెహ్రూ,మిగిలిన కుటుంబ సభ్యులు వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజన ఏర్పాట్లు దగ్గర ఉండి పర్యవేక్షించారు, నియోజకవర్గలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రూ పుట్టిన రోజు వేడుకలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంత బాబు,జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు,మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రమణ్యం,చైతన్య రాజు,గన్ని కృష్ణ,రాజా సూరిబాబు రాజు, రాజోలు మాజీ జెడ్పిటిసి సాయిబాబా రాజు,జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, సుంకర తిరుమల కుమార్,మీసాల రాజు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తెలుగుదేశం జనసేన,బిజెపి నాయకులు,జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు వేల సంఖ్యలో విచ్చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగానే ఎమ్మెల్యే బొకేలు ,పూలదండలు వద్దని చెప్పడంతో పెన్నులు, పుస్తకాలు, మొక్కలు తీసుకుని ఎమ్మెల్యేకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం,జనసేన, భాజపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# న్యాచురల్ కలర్స్ పై కలంకారి కళాకారులకు అవగాహనా సదస్సు





**పెడన,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోలవరం గ్రామం లో హెచ్ సి ఎల్ ఫౌండేషన్ వాసవ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో కలంకారి ఆర్టిసన్స్ కి కొత్త డిజైన్ పై మరియు న్యాచురల్ గా కలర్స్ ని ఏ విధంగా తయారు చెయ్యాలో వాటికి కావలసినవి ( అరటిపళ్ళు కరక్కాయ పువ్వు సున్నం బ్లు కేక్, పటిక కలిపి రెండు రకాల కలర్స్ పై ఆర్టిసన్స్ కి అవగాహనా కార్యక్రమం నిర్వహి ౦చడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత స్నేహిత కలంకారి ప్రొప్రెటర్ మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాసరావు కలర్స్ ట్రైనర్ వెంకటేశ్వరావు కలంకారి ఆర్టిసన్స్ పాల్గొన్నారు.

# కొత్త పుంతలు తొక్కుతున్న పారిశుధ్యం



**విస్సన్నపేట,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు డివైడర్లకు ఇరువైపులా ఉన్న ఇసుకరజనును తొలగించే ప్రక్రియలో భాగంగా గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలో భాగంగా ఈవో హరికృష్ణ ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీకారం చుట్టడం జరిగింది. వాహనదారులు తమ రాకపోకల సమయంలో గతంలో కళ్ళల్లో దుమ్ముపడేదని ఇకనుండి అలాంటి ఇబ్బందులు లేకపోవడం సంతోషకరమని వారు అంటున్నారు.

# మునగ కరివే పాకు ఆకుల నందు పుష్కలంగా విటమిన్స్



**కంచికచర్ల,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** పలు రకాలవిటమిన్స్ పుష్కలంగా ఉండే కరివేపాకు మునగ ఆకు పౌడర్ తప్పనిసరిగాగర్భిణీస్త్రీలు మరియు బాలింతలు వాడాలని కంచికచర్ల మండల ఐ సి డి ఓ సూపర్వైజర్ తారాబి తెలిపారు. జిల్లాప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశం సారం గర్భిణీ బాలలకు ప్రతి మూడో శుక్రవారం పోషకాలపై కంచికచర్ల పట్టణ పరిధిలో గల 12 అంగన్వాడి సెంటర్ నందు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ తారాబి గర్భిణీ బాలింతలకు విటమిన్స్ పుష్కలంగా దొరికే మునగ ఆకు కరివేపాకు పౌడర్ పై వారికి అవగాహన కల్పించడం జరిగినది. తప్పనిసరిగా మునగ కరివేపాకు చెట్లను తమ పెరట్లో నాటుకోని వాటిని సంరక్షించుకోవాలని సూపర్వైజర్ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలతోపాటు అంగన్వాడి వర్కర్,టి వాణి హెల్పర్,బి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన అన్ని హామీలను నెరవేరుస్తాం - ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** మండలంలో గల చిన్న పాండ్రాక ఇంతేరు గ్రామపంచాయతీలో గల గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా NRGS సీసీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమంలో పెడన నియోజక వర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు చినపాండ్రాక గ్రామం నందు ,20.00.000 లక్షల రూపాయల నిధులతో మరియు ఇంతేరు గ్రామంలో 17.00.000.లక్షల నిధులతో ఆయా పంచాయితీలలో పల్లె పండుగ వారోత్సవాలు జరిగాయి ఈ కార్యక్రమంలో భాగంగా పెడన శాసనసభ్యులు ఎన్ ఆర్ జి ఎస్ సి సి రోడ్ల శంకుస్థాపనలో పాల్గొని ఇంతేరు చిన్న పాండ్రాక పంచాయతీలలో సిసి రోడ్ల నిర్మాణానికి నాంది పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అస్తవ్యస్తంగా ఉన్న ప్రతి రంగాన్ని కూటమి ప్రభుత్వం చక్కదిద్ది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన అన్ని హామీలను నెరవేర్చేందుకు కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసి రావు. జిల్లా కార్యదర్శి కూనసాని చిన్న మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య మాజీ నీటి సంఘం దాసరి ఆదినారాయణ పాశంనాగమల్లేశ్వరావు తమ్ము ఏడుకొండలు తమ్ము రంగారావు విశ్వనాదపల్లి మల్లికార్జున రావు పడమటి నాగు పడవల రామకృష్ణ పడమటి మోహన్ రావు వాలిశెట్టి రామమూర్తి. పులిబాస్కరావు పడమటిపోతరాజు అమ్రుతాలరాజు మహ్మద్ వాజిద్ మహ్మద్ ఇర్ఫాన్ దాసరి వాలిశెట్టి రామూర్తి ఏడుకొండలు సర్పంచ్ బాయమ్మ యాదంరెడ్డికొండ అధికారులు శశి కుమార్ నగేష్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ పుట్టినరోజు వేడుకలు

- పేదలకు సహాయ పడాలి





**కాకినాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** పుట్టినరోజు వేడుకలు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ పేరిట పేదలకు సహాయం అందించాలని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ పుట్టినరోజు సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదల సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ బత్తుల సూర్య ప్రసాద్ మండపాక వీర వెంకట సత్యనారాయణ మండపాక నాగబాబు ఏర్పరచిన కేకు కట్ చేసి చెరుకూరి సాయిరాం వర్మ కటౌట్ తో భారీ ర్యాలీతో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పరిచిన అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీ వద్ద చెరుకూరి సాయిరాం వర్మ జన్మదిన పురస్కరించుకుని పేదలకు 5 కేజీల రైస్ బ్యాగ్ లు,మహిళలకు చీరలు పంపిణీ జరిగింది అనంతరం అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీలో భారీ ఎత్తున అన్నదానం జరిగింది ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ చెరుకూరి సాయిరాం వర్మకి రాష్ట్ర కమిటీ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చెరుకూరి సాయిరాం వర్మ గత 2014 నుంచి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలకు అండగా ఉంటూ ప్రజాసేవ తన సేవగా పేద ప్రజలకు అండగా ఉంటూ సంత లాభం కొంత మానుకుని పరులకు స్వార్పడాలని నివాదంతో ఎప్పుడు సేవా కార్యక్రమాలతో ముందుండే వ్యక్తిని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా జగదీష్,యూత్ బత్తుల సూర్య ప్రసాద్,యూత్ చెరుకురి సాయిరాం వర్మ అభిమానులు,సభ్యులు రబ్బాని తెలుగు దేశం కార్యకర్తలు మహిళా మణులు పాల్గొన్నారు.

# ప్రజలకు అసౌకర్యం కలిగే ప్రాంతాల్లో మద్యం దుకాణాలు వద్దు..

- ఎక్సైజ్ అధికారులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశం.



**అవనిగడ్డ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** ప్రజలకు అసౌకర్యం కలిగే ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా చూడాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అవనిగడ్డలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, దేవాలయాలు, ప్రార్థన మందిరాలకు దూరంగా, ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసేలా శ్రద్ధ వహించాలని సూచించారు. మద్యం దుకాణాల ఏర్పాటు విషయంలో ప్రజల అభ్యంతరాలు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు.

# సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం



**పెడన,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** ఎం ఎన్ వి సత్యనారాయణ డాక్టర్ సతీమణి బిందు వాళ్ల కుమార్తె అయిన చిరంజీవి ధుతుశ్రీ జన్మదిన వేడుకలను సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అద్దంకి నాగ శంకర్ మాట్లాడుతూ దుతూ శ్రీ నిరుపేదల సమక్షం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది పుట్టినరోజు పండుగను హంగులు ఆర్భాటాలకు పరిమితం చేయకుండా ఇలా నిరుపేదల సమక్షంలో జరుపుకోవడం పేదవానికి ఒక పూట భోజనం పెట్టడం చాలా సంతోషాన్ని ఇస్తుందని ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు. ఇంక ముందు కూడా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు పోతామని నాగ శంకర్ తెలియజేశారు..

# నందిగామ లో పోషకాహారం విలువలపై మహిళలకు అవగాహన



**పెడన,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** పెడన మండలం నందిగామ పంచాయతీ హరిజన వాడ అంగన్వాడి కేంద్రం లో శుక్రవారం నాడు పోషకాహారం విలువల పై మహిళలకు అవగాహన సదస్సు( కమ్యూనిటీ బేస్ ఈవెంట్ ) నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం సూపర్వైజర్ కల్పవల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని పోషకాహారం విలువల గురించి మహిళలకు తగు సూచనలు సలహాలు అందజేశారు. అంగన్వాడీ కార్యకర్త కోటేశ్వరమ్మ ప్రయోగాత్మకంగా మునగాకు కరివేపాకు సంయుక్త భాగస్వామ్యంతో వంటను చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మహత్తర అభివృద్ధి కార్యక్రమం చేపట్టారు

- చంద్రబాబు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు
- పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- కోడూరు, లింగారెడ్డి పాలెం, హరిపురం గ్రామాల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**కోడూరు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన మహత్తర కార్యక్రమానికి సీఎం చంద్రబాబు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం కోడూరు మండలంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. లింగారెడ్డిపాలెం గ్రామంలో రూ. 52లక్షల 90 వేలతో ఎనిమిది సీసీ రోడ్లు, హరిపురం గ్రామంలో రూ. 61లక్షల 40 వేలతో పదకొండు సీసీ రోడ్లు, కోడూరు గ్రామంలో రూ. 55లక్షలతో ఆరు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని, స్థానిక సంస్థలకు నిధులు, విధులు, గౌరవం ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు సమకూర్చడంతో పాటు కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా వారే ఖర్చు పెట్టుకుని అభివృద్ధి పనులు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం పురస్కరించుకొని కోడూరు మండలంలో రూ. నాలుగు కోట్ల 47 లక్షల పదివేలతో 68 సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని రైతాంగానికి మేలు చేసేందుకు తాను గెలిచిన వెంటనే రూ. అయిదు కోట్లు మంజూరు చేయించి డ్రైనేజీలు, పంట కాలువల్లో తూటికాడ, గుర్రపు డెక్క తొలగించినట్లు తెలిపారు. తాజాగా రత్నకోడు మేజర్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు రూ. 73 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి, యువత ఉపాధికి కీలకమైన గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం మంజూరు ద్వారా దాదాపు రూ. 20 వేల కోట్ల నుంచి రూ. 30 వేల కోట్ల వరకు అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అప్పుల్లో మునిగిపోయిన రాష్ట్రాన్ని ఎలా బాగు చేసుకోవాలో అర్థం కాని స్థితిలో పరిపాలన చేపట్టిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెల్లో పండుగ వాతావరణం తెచ్చారన్నారు. నియోజకవర్గంలో దాదాపు రూ. 30 కోట్లతో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్, జనసేన పార్టీ అవనిగడ్డ, కోడూరు మండలాల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, టీడీపీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, డీఈఈ పగడాల సురేష్ బాబు, సర్పంచులు యర్రంశెట్టి కనకదుర్గ, వెర్రి పావని, కనగాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు తిమ్మన వెంకట నాంచారయ్య, దాసరి వెంకటేశ్వరరావు, సనకా శైలజ, మాజీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, ఎంపీడీఓ సుధాప్రవీణ్, ఉపాధి ఏపీఓ రవికుమార్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, నాయకులు యర్రంశెట్టి దామోదర్, పూతబోయిన కరుణకుమార్, తోట సోమశేఖర్, ఉల్లి శేషగిరిరావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన శ్రీనివాసరావు, గుడివాక శివరావు, గుడిసేవ సూర్యనారాయణ, జరుగు ఆదినారాయణ, ముళ్ళపూడి మహేష్, జరుగు లక్ష్మణ, పూతబోయిన లక్ష్మణరావు, దాసరి పవన్ కళ్యాణ్, పూషడపు భానుమూర్తి, తాతా పోతురాజు, కోట సుబ్బారావు, దాసరి వెంకట కృష్ణారావు, కాగిత రామారావు, చిట్టిప్రోలు మనేష్, యలవర్తి వినోద్, దామెర్ల నారాయణ, బడే భావన్నారాయణ, సిద్ధినేని అశోక్ నాయుడు, చిట్టిప్రోలు ఉత్తేజ్, ఆరేపల్లి లక్ష్మీనారాయణ, బొలిశెట్టి విఠల్ రావు పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు.

# ఎడిటోరియల్

## కెనడాలో నిజ్జర్.. అమెరికాలో పన్నూ..
## మన 'రా' పైనే కన్ను?

కెనడాలో నిజ్జర్.. అమెరికాలో పన్నూ.. మన 'రా' పైనే కన్ను? హర్దీప్ సింగ్ నిజ్జర్.. కెనడాలో గత ఏడాది హత్యకు గురైన ఖలిస్థానీ సానుభూతి పరుడు. ఇప్పుడు ఇతడి హత్యనే భారత్–కెనడా మధ్య దౌత్య సంబంధాలను ఎన్నడూ లేనంత కనిష్ఠానికి దిగజార్చింది. కెనడా కేంద్రంగా ఖలిస్థానీ అనుకూల కార్యకలాపాలకు పాల్పడుతున్న నిజ్జర్ ను చంపేయడంతో ఈ పని చేసిందెవరా? అనే ప్రశ్నలు తలెత్తాయి. అయితే, దాదాపు అదే సమయంలో మరో ఖలిస్థానీ గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకూ కుట్ర జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి.నిజ్జర్ కార్యస్థానం కెనడా అయితే.. పన్నూది అమెరికాది. అందుకే పన్నూపైన హత్యాయత్నం జరిగిందన్న ఆరోపణలపై అమెరికా దర్యాప్తు జరుపుతోంది. అమెరికానే రంగంలోకి దిగితే ఇక దానికి తమ ప్రాధాన్యాలు తప్ప వేరేమీ పట్టవు. ఇందులో భాగంగానే భారత్ కు చెందిన నిఖిల్ గుప్తా అనే వ్యక్తిపై అభియోగాలు మోపింది. ఇప్పుడు మన మాజీ ఇంటెలిజెన్స్ అధికారిపైనా అభియోగాలు నమోదు చేసింది.పన్నూ హత్య కుట్ర వెనుక ఉన్నది భారత్ కు చెందిన రా మాజీ అధికారి అని.. అతడే దీనికి డైరెక్టర్ అని అమెరికా న్యాయశాఖ అభియోగాల్లో పేర్కొంది. ఈ మేరకు న్యూయార్క్ కోర్టులో చార్జి షీట్ వేసింది. ఇందులో పేర్కొన్న పేరు వికాస్ యాదవ్ (39). ఈయనపై నగదు అక్రమ చెలామణీ, కుట్రకు వ్యక్తులను నియమించడం, పన్నూ హత్యకు ప్రణాళిక అభియోగాలను మోపింది. వికాస్ ఎక్కడున్నదీ తెలియడం లేదని పేర్కొంది. వికాస్ భారత ప్రభుత్వ మాజీ అధికారి. విదేశీ ఇంటిలెజెన్స్, రా విభాగాలలను నిర్వహించే కేబినెట్ సెక్రటేరియట్ లో ఉద్యోగం చేశారు.నిజ్జర్ హత్య జరిగిన సమయంలోనూ తమ దేశంలో పన్నూ హత్యకూ కుట్ర జరిగిందని.. అయితే, దాన్ని తాము విచ్ఛిన్న చేశామని అమెరికా ఆరోపించింది. దీనికి భారత ప్రభుత్వ ఉద్యోగితో కలిసి నిఖిల్ కుట్ర పన్నారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. నిఖిల్ ను చెక్ రిపబ్లిక్ జైలు నుంచి అమెరికాకు అప్పగించారని కథనాలు వచ్చాయి. అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లు కూడా ఇచ్చింది. వీటిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ జరిపేందుకు స్వదేశంలో వేస్తామని మాత్రం చెప్పిం. అమెరికా అభియోగాల్లో పేర్కొన్న అధికారి ప్రస్తుతం తమ ప్రభుత్వంలో పనిచేయడం లేదని అమెరికాకు చెప్పింది. అయితే, ఇదంతా అయిన తర్వాతే వికాస్ యాదవ్ పై అమెరికా అభియోగాలు మోపడం గమనార్హం.

## కనిగిరి అమరావతి గ్రౌండ్స్ లో మెగా కంటి వైద్య శిబిరం





**కనిగిరి అక్టోబర్ 18 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో శుక్రవారం జనని చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు.కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వృద్ధులకు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డా బిపిన్ కంటి వైద్య పరీక్షలు చేశారు.73 మంది కొత్తగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 59 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక .ఆపరేషన్ కు ఎంపికైన వారిలో మొదటి విడతగా 14 మంది, ఈనెల 20వ తేదీన 45 మందిని ప్రత్యేక వాహనాల్లో శంకర కంటి ఆసుపత్రికి తరలిస్తారు. ముందుగా గత నెలలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కంటి వైద్య పరీక్షలు చేసి ఉచిత కళ్ళద్దాలు పంపిణీ, చుక్కల మందులు అందజేశారు. వలంటీర్లుగా నాగబాబు, షేక్ జంషీర్ అహ్మద్, అశోక్, రెహ్మాన్, దొరసాని, తులసి, పార్వతి, కరిముల్ల, షేక్ షరీఫ్, శంకర కంటి ఆసుపత్రి పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కానింగ్ కేంద్రాల ను తప్పనిసరిగా నమోదు చేయాలి!!!



**మచిలీపట్నం అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జిల్లాలో లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టం ను పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జి గీతాబాయి తెలిపినారు. మచిలీపట్నం లోని సాయి జస్విక మెటర్నిటీ హాస్పిటల్ లో స్కాన్ సెంటర్ కేంద్రమును సందర్శించినారు. అలాగే రెన్యువల్ నిమిత్తం ఆంధ్ర హాస్పటల్ లోని స్కాన్ సెంటర్ ను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం పరిధిలో నమోదు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే ఐఎంఏ గుర్తింపును కూడా రద్దు చేస్తామన్నారు. ముఖ్యంగా జిల్లాలో తక్కువ లింగ నిష్పత్తి గల ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయిలో ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు

## డ్రైన్ల నిర్మాణ సమయంలో తాత్కాలిక మార్గాన్ని కల్పించండి

● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రెయిన్ల నిర్మాణ లేదా మరమ్మత్తుల సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తాత్కాలిక మార్గాన్ని కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ఈఎస్ఐ హాస్పిటల్, గుణదల నందు పర్యటించి, అధికారులకు ఆదేశించారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈఎస్ఐ హాస్పిటల్ కి వెళ్ళుటకు తాత్కాలికదారిని ఏర్పాటు చేసి, త్వరతి గతిన పనులు పూర్తి చేయమని ఆదేశాలు ఇచ్చారు. అలాగే విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు వారికి తాత్కాలికంగా దారిని ఉపయోగించేటట్టు చర్యలు తీసుకుని డ్రైన్ల పనులు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. డ్రైన్ నిర్మాణం,మరమ్మతుల వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండాలని, ప్రజలు వినియోగించే మార్గానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండాలని అన్నారు. ఈ పర్యటనలో సుపరిండెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ జి సామ్రాజ్యం, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విక్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరస్వతి ప్లాజాలో వరద బాధితులకు చీరల పంపిణీ





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విక్కీ ఫౌండేషన్ తన వంతు బాధ్యతగా విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారాలు అందించడం అభినందించదగ్గ విషయమని బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్ అన్నారు. నంద్యాల జిల్లా కోయిలకుంట్ల కు చెందిన విక్కీ ఫౌండేషన్ నిర్వాహకులు విక్కీగోపిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బుడమేరు వరద బాధిత మహిళలకు చీరలు, చిన్నారులకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కేఎల్ రావు పార్క్ రోడ్ లోని సరస్వతీ ప్లాజా లో జరిగిన కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్ హాజరై చీరల పంపిణీ ప్రారంభించారు. కేఎల్ రావు నగర్ దీన దయాల్ నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో బుడమేరు ముంపు బాధిత మహిళలకు చీరలు చిన్నారులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్నాయక్ మాట్లాడుతూ విక్కీ గోపిరెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు బట్టలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న విక్కీ ఫౌండేషన్ సభ్యులను హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఫౌండేషన్ నిర్వాహకులు విక్కీ గోపి రెడ్డి మాట్లాడుతూ బాధితులు పడుతున్న ఇబ్బందులను గమనించి వారికి తమ వంతు సహాయం అందించాలని బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శివకుమార్ పట్నాయక్ సహకారంతో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్, గుర్రం రాంబాబు, కిరణ్ కుమార్, పట్నాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిటర్నింగ్ ఆఫీసర్ గా తహసీల్దార్ వెంకటేశ్వర్లు

● పట్టభద్రుల ఓటు పత్రాలు స్వీకరణ - పరిశీలన బాధ్యతలు

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):-** త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరం అవుతున్నాయి. అందులో భాగంగా పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేందుకు ఫారాలు ప్రక్రియ ప్రారంభమైంది. దీనికి సంబంధించి అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిటర్నింగ్ అధికారి గా ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వెంకటేశ్వర్లు నియామకమయ్యారు.రిటర్నింగ్ అధికారి హోదాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటు నమోదు దరఖాస్తులను స్వీకరిస్తారు. అనంతరం పరిశీలించి నమోదుకు సిఫార్సు చేస్తారు. ఈ ప్రక్రియలో భాగంగా దరఖాస్తు ఫారంపై గెజిటెడ్ ఆఫీసర్స్ సంతకం తప్పనిసరి చేశారు. ఈ సంతకాన్ని గెజిటెడ్ హోదాలో ఉన్న అధికారులు చేయవచ్చు. రిటర్నింగ్ అధికారిగా ఉన్నందున ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సంతకం చేసేందుకు అవకాశం లేదు.ఆయన సంతకం చేసి ఆయనే పరిశీలన చేయడం సరికానందున దరఖాస్తుదారులు ఇతర అధికారులతో గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేయించుకోవాల్సిందిగా కోరారు.ఎంపీడీవో, ఎంఈవో, ప్రభుత్వ వైద్యాధికారులు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కాలేజ్ ప్రధానోపాధ్యాయులు, వెటర్నరీ డాక్టర్, అగ్రికల్చర్ ఆఫీసర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అందరూ గెజిటెడ్ సంతకానికి అర్హులు. కావున సమాచారం నిమిత్తం తెలియజేయడమైనది.




## నవోదయలో ఖాళీ సీట్లకు దరఖాస్తులు చేసుకోండి

**పీఎం శ్రీ జవహర్ నవోదయ ప్రిన్సిపల్ ఇంచార్జి శ్రీనివాసులు**



**నెల్లూరు అక్టోబర్ 18 (వార్తాప్రభ)** నవోదయలో 9వ మరియు 11వ తరగతిలో ఖాళీ సీట్లకు 2025-26 విద్యా సంవత్సరానికి ఆన్లైన్లో దరఖాస్తులు కోరడం జరుగుతుం దని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల ంలోని కృష్ణాపురం పియం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇంచార్జి పి. శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.2025-26 విద్యాసంవత్సరానికి 9వ తరగతి మరియు పదకొండవ తరగతిలో ప్రవేశం కొరకు నవోదయ ముందుగా ఎంపిక పరీక్ష రాయవలసి ఉంటుందని ఎంపిక పరీక్ష రాసేందుకు ముందుగా ఆన్లైలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకోవడానికి 30-10-2024 చివరి తేదీ అన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ ను కలిసిన వైసిపి నాయకులు గోరుముచ్చు గోపాల్ యాదవ్.



**కైకలూరు అక్టోబర్ 18 (వార్తా ప్రభ)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ను కలిసిన జిల్లా వైసీపీ నాయకులు గోరుముచ్చు గోపాల యాదవ్, బివి రావు ఈ రోజు సాయంత్రం ఏలూరు జిల్లా ప్రధాన పార్టీ కార్యాలయం నందు ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిఎన్ఆర్ ను మర్యాదపూర్వకంగా కలసి శుభాబినందనలు తెలిపారు. వీరితో పాటు మాజీ ఏఎంసి చైర్మన్ నేరుసు చిరంజీవి పాల్గొన్నారు.

## ఎంపిడిఓ డెమొక్రటిక్ పిఆర్టియు నాయకుల సత్కారం



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):-** బదిలీపై మండలానికి నూతనం గా వచ్చిన అభివృద్ధి అధికారిణి సునీత శర్మను మర్యాదపూర్వకంగా కలిసారు డెమొక్రటిక్ పిఆర్టియు మండల నాయకులు.ఆమెను పుష్పగుచ్ఛం మిచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సునీత శర్మ మాట్లాడుతూ అన్ని ఉపాధ్యాయు వృత్తి అత్యంత పవిత్రమైనది అని, దానిని సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. పాఠశాలలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల డెమొక్రటిక్ పిఆర్టియు అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శులు, జయశ్రీ, షేక్ బాజీ మరియు మూలపాడు పాఠశాల సముదాయ సిఆర్పి నాగేశ్వరావు పాల్గొన్నారు.

## శిరివరంలో బీటీ రోడ్డుకు భూమి పూజ

**లేపాక్షి అక్టోబర్ 18 (వార్తా ప్రభ)** హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండలం శిరివరం పంచాయతీలో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో 10 లక్షల వ్యయంతో బీటీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎంపీటీసీ వెంకటేష్ పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు , రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ ఉన్న వాళ్ళు మాత్రమే బాణసంచా అమ్మకాలు జరపాలి-డి.ఎస్.పి

**అక్రమ నిల్వలపై ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలి**



**మచిలీపట్నం అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** రాబోయే దీపావళి పండగను పురస్కరించుకుని మచిలీపట్నం డి.ఎస్.పి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర్ డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ ఇటీవల బందరు సబ్ డివిజన్ పరిధిలో అనుమతి లేని బాణసంచా విక్రయానికి పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేశామని అన్నారు. మచిలీపట్నం సబ్ డివిజన్ లో 6 కేసులు, గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో 8 కేసు నమోదు చేశామని అన్నారు. ప్రభుత్వ అనుమతి లేని అక్రమ బానిసంచ నిల్వలపై ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ అధికారులు గుర్తించిన ప్రదేశాలలో మాత్రమే బాణసంచ, క్రాకర్స్ ను విక్రయించాలని అన్నారు. విక్రయదారులు బాణసంచా అమ్మే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, బాణసంచా ప్రమాదాలు నివారించడానికి నీళ్లు, ఇసుక మూటలు ,కార్బన్ డయాక్సైడ్ సిలిండర్లను షాపుల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలపూడి, గూడూరు సిఐలు తదితరులు పాల్గొన్నారు

**ఉచిత ఇసుకపై ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ**

## పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో సీఐటీయూ వినతిపత్రం అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఉచిత ఇసుక సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజన చౌదరి కార్యాలయం ఇంచార్జి కి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు.ఎన్నికల్లో ఉచిత ఇసుక వాగ్దానం ఇంకా అమల్లోకి రాకపోవడంతో నిర్మాణ కార్మికులు పనులు లేక చాలా అవస్థలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటినా కూడా ఉచిత ఇసుక విధానంపై అస్పష్టంగా ఉందని,దీనితో ఇసుక ధర అమాంతంగా పెరిగి ప్రజలు కొనలేక నిర్మాణాలను ఆపేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అక్రమ ఇసుక తవ్వకాలు,అమ్మకాలు యదేచ్ఛగా జరుగుతున్న కూడా ప్రభుత్వచర్యలు శూన్యంగా ఉన్నాయని, చిన్న,మధ్య తరగతి నిర్మాణ దారులు తమ నిర్మాణాలను ఆపేసుకుని ఇబ్బందులు పడుతున్నారని,దీంతో నిర్మాణ కార్మికుల ఉపాధి,ఆర్థిక పరిస్థితి పైన తీవ్రమైన నష్టం పడిందని, వెంటనే ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసే పద్ధతిలో తమరు కృషి చేయాల నివింత పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటేశ్వరరావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు)జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు పి. నరసింహారావు, అప్పారావు మరియు పశ్చిమ నగర నాయకులు సుబ్బారెడ్డి,కే శంకరయ్య,జానీ,మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.

## ముఠా ఆటోలకు ట్రాఫిక్ పోలీసులు రాస్తున్న కేసులు ఆపాలని ఏ సి పి రామచంద్రరావు కి సీఐటీయూ వినతిపత్రం అందజేత



**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఠా కార్మికులు సరుకు ఎగుమతి,దిగుమతుల కోసం వినియోగిస్తున్న గూడ్స్ ఆటోలకు ట్రాఫిక్ పోలీసులు రాస్తున్న కేసులను వెంటనే ఆపాలని వెస్ట్ జోన్ టాపిక్ ఏసిపి కి ముఠా వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాయకత్వం శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ పత్రంలో ముఠా కార్మికులు ఎగుమతి, దిగుమతులు కోసం మారిన పరిస్థితుల్లో గూడ్స్ ఆటోల వినియోగం తప్పనిసరి అయిందని, సరుకు దిగుమతికి అదే ఆటోలో ముఠా కార్మికులు వెళ్లాల్సి రావటం తప్పనిసరని,ఈ పని పద్ధతిని అర్థం చేసుకుని ముఠా కార్మికులకు విధిస్తున్న కేసులు,చలానాలను ఆపాలని,అందుకు పోలీసు శాఖ వారు సహకరించి ముఠా కార్మికులకు ఆదుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్ యునియన్(సిఐటియు) నాయకులు జి.వెంకట్రావు(చౌదరి), కాశయ్య,ఏడుకొండలు,వెంకటేశ్వర్లు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టరు ఓ.ఆనంద్



**చేజర్ల అక్టోబర్ 18 (వార్తా ప్రభ)** మండలంలోని పెరుమాళ్ళ పాడు రెవెన్యూ పరిధి లోని చల్లప నాయు డుపల్లి గ్రామంలో శుక్రవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పర్యటించారు.ఈ సందర్భంగా నడికుడి-కాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణలో భాగంగా ఆయన నష్టపరిహారానికి సంబంధించి రైతులతో మాట్లాడారు. భూములు ఇస్తున్న రైతులు అక్కడ ఎటువంటి పంటలు పండిస్తున్నారు మీరు వారిని అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఎకరం భూమి రేటు ఎంత ఉందో స్థానికులను అడిగి తెలుసుకు న్నారు.రైల్వే పనులపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డిఓ బి.పావని చేజర్ల ఇన్చార్జి తహశీల్దారు ఆర్.మస్తానయ్య ఇన్చార్జి ఎంపీడీవో విజయ లలిత మండల టిడిపి నాయకులు కొమ్మి సిద్దుల నాయుడు ఆయా గ్రామాల రైతులు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

# ఇదేందయ్యా....ఇది..!పక్కపక్కనే రెండు వైన్స్ షాపు లా....!

- కొండపల్లి పట్టణంలో వెంకట దుర్గ, కనకదుర్గ పేర్లతో పక్కపక్కనే రెండు వైన్స్ షాపులు......
- గతంలో ఇక్కడన్నా వైన్స్ వద్ద అనేకసార్లు ఘర్షణలు, ట్రాఫిక్ కు అంతరాయం
- ఎక్సైజ్ శాఖ స్పందన ఏమిటో....?

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి పట్టణంలో రెండు వైన్స్ షాపులు పక్కపక్కనే వెలిశాయి. ప్రభుత్వం కొండపల్లి పట్టణానికి రెండు, ఇబ్రహీంపట్నం మండలానికి మూడు వైన్స్ షాపులను కేటాయించింది. ఈ షాపులను దక్కించుకునేందుకు పలువురు టెండర్లు దాఖలు చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన లాటరీలో కొండపల్లి పట్టణంలో రెండు షాపుల్లో ఒకటి మైలవరానికి చెందిన వైసీపీ నాయకుడు, మరొకటి గుంటుపల్లికి చెందిన వ్యక్తి దక్కించుకున్నారు. అయితే కొండపల్లికి కేటాయించిన రెండు షాపుల్లో ఒకటి కొండపల్లి, మరొకటి ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేయవచ్చని భావించారు. ఇబ్రహీంపట్నంలో షాపు ఏర్పాటు చేయని పక్షంలో కొండపల్లిలోనే వేర్వేరు చోట్ల ఏర్పాటు చేస్తారని ఊహాగానాలు వినిపించాయి.అయితే అనూహ్యంగా రెండు షాపులు పక్కపక్కనే గురువారం ప్రారంభమయ్యాయి. కొండపల్లి అప్మెల్ సెంటర్ లో మైలవరం వైసీపీ నాయకుడు దక్కించుకున్న షాపును వెంకట దుర్గ వైన్స్




పేరుతో ప్రారంభించాడు. పక్కనేగత ప్రభుత్వంలో నిర్వహించిన ప్రభుత్వ మద్యం దుకాణంలో గుంటుపల్లికి చెందిన వ్యక్తి కనకదుర్గ వైన్స్ పేరుతో షాపును ప్రారంభించాడు. వెంకట దుర్గ, కనక దుర్గ పేర్లతో రెండు వైన్స్ షాపులను పక్కపక్కనే ప్రారంభించడంతో జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న చోదకులు ఔరా అంటున్నారు. ఇదిలా ఉంటే మద్యం మత్తులో ఉన్న మందుబాబులు, మద్యం కోసం వస్తున్న మద్యం ప్రియులు ఇదేందయ్యా.. ఇది.. రెండు షాపులు ఒక్కచోటేనా? ఇది.. నేను చూడలా? అంటున్నారు. కాగా గత ప్రభుత్వంలో ఇక్కడ ప్రభుత్వ మద్యం దుకాణంలో రోజుకు మినిమం రూ.4 లక్షల వరకు, ఆదివారాలు, పండుగ రోజుల్లో రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు మద్యం విక్రయాలు జరిగాయంటే ఇక్కడ మందుబాబుల రద్దీ ఎలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఆ కారణంగానే ఇక్కడ మద్యం విక్రయాలు భారీగా జరుగుతాయని భావించిన నిర్వాహకులు పోటీలు పడి ఇక్కడ షాపులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే రెండు షాపులు ఒకేచోట ఉండటాన్ని ఎక్సైజ్ అధికారులు వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. గతంలో ఒక షాపు ఉన్నప్పుడు అనేక సందర్భాల్లో మందుబాబుల మధ్య ఇక్కడ గొడవలు జరిగాయి. రెండు షాపులు ఉంటే వ్యాపారంలో పోటీలు ఏర్పడి గొడవలు, ఘర్షణలు పెరిగే అవకాశం లేకపోలేదు. అందువల్ల ఒక షాపును మరో చోటుకు మార్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మద్యం సిండికేట్ రహస్యంగా సమావేశమై ఒక నిర్ణయానికి రానున్నట్లు సమాచారం. గొడవలు, ఘర్షణలు జరగక ముందే ఎక్సైజ్ అధికారులు ఒత్తిడి చేస్తే త్వరలోనే ఒక షాపును మరో చోటుకు మార్చవచ్చని అనుకుంటున్నారు. ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తారో? మద్యం సిండికేట్ ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇక ఇబ్రహీంపట్నం మండలంలో ఏర్పాటు చేయాల్సిన మూడు వైన్ షాపులు ప్రారంభించారు.

## కరెంటు ట్రూ అప్ చార్జీల భారం ప్రజలపై వద్దు

- సిపియం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కరెంటు ట్రూ అప్ చార్జీలు 8,114 వేల కోట్ల భారం ప్రజలపై మోపొద్దని సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలపై కరెంటు ట్రూ అప్ చార్జీల భారాన్ని వాడుకున్న కరెంటుకు అదనంగా ఈ ట్రూ అప్ చార్జీలు సర్చార్జీల పేరుతో విపరీతంగా ప్రజలపై భారాలు వేస్తున్నారని దీన్ని తక్షణమే ఆపాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. కరెంటు చార్జీలు పెంచనని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు కరెంట్ చార్జీలు పెంచే విధంగా తిలోదకాలు దిద్దుతుందన్నారు. కరెంటు చార్జీలు పెంచితే కూటమి ప్రభుత్వానికి ప్రజలు షాక్ ఇస్తారని గతాన్ని గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు. హై వోల్టేజ్ లో ఉన్న ప్రభుత్వానికి లో వోల్టేజ్ ప్రజలు గిప్టుగా ఇస్తారన్నారు. మరోపక్క ధరలు పెరిగి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు ధరలు తగ్గించాల్సిన ప్రభుత్వం ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎ విఠల్ రావు, బేబీ సరోజిని, కామేశ్వరరావు , రమణమ్మ, రామారావు, విజయ్,నవీన్, ప్రభుదాస్, అంజలి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రెజ్లింగ్ కి కేబీఎన్ విద్యార్థి



**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ నున్న లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 బాలుర రెజ్లింగ్ పోటీలో తమ కళాశాల విద్యార్థులు ఎం లక్ష్మీనారాయణ, ఎం బంగారు రెడ్డి సీనియర్ సి ఎస్ ఈ విభాగానికి చెందిన తమ కళాశాల విద్యార్థులు ఈ పోటీల్లో సత్తా చాటి ఎం లక్ష్మీనారాయణ గోల్డ్ మెడల్ సాధించగా ఎం బంగారు రెడ్డి బ్రాంచ్మెడల్ సాధించడం జరిగినది అంతేకాకుండా ఎం లక్ష్మీనారాయణ ఈనెల 23 నుంచి ఉత్తర ప్రదేశ్ లో జరగబోయే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక అయ్యాడని ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు తెలియజేశారు తమ కళాశాల క్రీడల్లో అత్యున్నత స్థానాన్ని అలంకరించిందని కళాశాల యాజమాన్యం చదువుతోపాటు క్రీడలకు ఉన్నత స్థానాన్ని కల్పిస్తుందని తెలియజేశారు విద్యార్థులని కళాశాల వ్యాయామ విభాగాధిపతి శ్రీ డి హేమచంద్రరావుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి విజయ్ బాబు హాలో అధ్యాపకులు అభినందించారు అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం వద్ద భారీ ఎత్తున మహా అన్నసంతర్పణ కార్యక్రమం

**విజయవాడ, అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి):**స్థానిక కస్తూరిభాయి పేటలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం వద్ద దసరా నవరాత్రులు సందర్భంగా ముత్యాలమ్మ సంక్షేమ సంఘం కమిటీ ఆద్వర్యంలో దాదాపు 7 వేల మందికి మహా అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, దేవస్థాన నాయకులు రాచ మళ్ళ పర్వతాలు, వెలుగు వీర భద్రయ్య, కునుకుంట్ల చంద్ర రావు, కమిటీ సభ్యులు,అమ్మవారి భక్తులు విశేషంగా పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నందు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకాతిరుమల రావు





**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని ఈ నెల 21 తేదిన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోతున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకాతిరుమల రావు, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఇతర అధికారులతో కలిసి ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కు రానున్నారు. అందుకే స్టేడియం నందు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని స్టేడియం పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించి తగు సూచనలును జారీచేయడం జరిగినది. కా ర్యక్రమం లో రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వా రకాతిరుమల రావు , నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , లా, ఆర్డర్ ఐ.జి. శ్రీకాంత్ , డి.ఐ.జి.లు శ్రీమతి రాజకుమారి, అమ్మిరెడ్డి , ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయకపోతే ఉద్యమం

**సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్.**

**కనిగిరి అక్టోబర్ 18 వార్తా ప్రభ ప్రతినిధి**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయంలో నిరసన తెలియజేసి అధికారులకు వినతి పత్రం అందజేశారు. అక్కడనుండి ర్యాలీగా సిఎస్పురం బస్టాండ్ సెంటర్ కు వచ్చి అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న రాష్ట్ర ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలతో భారాల మోపుతుందని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పేరుతో 2022 ,23 ,సంవత్సరాణనికి సంబంధించి 8113 కోట్లు రూపాయలు ప్రజలపై భారం మోపుతుందని ఆరోపించారు.గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా లేదని విమర్శించారు.సన్నిధి




కాదని అన్నారు ఈ కార్యక్రమంలో కె మాల్యాద్రి, కే శంకర్ ,గౌస్ బాషా ,సిహెచ్ వెంకటేశ్వర్లు, షేక్ ఖాసిం సాహెబ్ ,ఖాదర్ ఉనీషా, రమిజా, అంజలి, మదారమ్మ, శ్రీను ,ప్రజలు పాల్గొన్నారు.

## వైభవపేతంగా "పల్లె పండగ"



**మచిలీపట్నం అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** నెలకుర్రు గొల్లపాలెం, తుమ్మల చెరువు , వాడపాలెం , కొత్త పల్లె తుమ్మల పాలెం గ్రామ పంచాయితీల నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ, ,క్లస్టర్ ఇంచార్జి వక్కపట్ల శ్రీనివాసరావు , చల్లా సీతారామయ్య , తూమాటి బసవసంకర రావు అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 5 వ రోజు రోడ్ నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగింది.సదరు కార్యక్రమం రాష్ట్రంలో ఉన్న 13,324 గ్రామ పంచాయితీల నందు నిర్వహించబడును. రూ.,4,500 కోట్ల నిధులతో 30 వేలకు పైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది ఇందులో సీసీ రోడ్స్ , బి.టి. రోడ్స్ , ప్రభుత్వ భవనాలకు ప్రహరీ గోడ , సీసీ డ్రైనేజీలు, గోకులాలు మొదలగు పనులకు నిధులు కేటాయించడం జరిగింది . ఈ సందర్భంగా గత ప్రభుత్వం రోడ్ల విషయంలో అలసత్వం వహించింది,కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కొన్ని రోజుల వ్యవధి లోనే అన్ని గ్రామ పంచాయితీలలో ప్రజలకు అధికారం ఇచ్చి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు. సదరు కార్యక్రమునకు జడ్డు జగ్గయ్య, డొక్కా నిరంజనారావు,భవిరెడ్డి దానయ్య, తలారి నాగార్జున రావు,కంచర్లపల్లి సుబ్బారెడ్డి మెడిసెట్టి రాజా,కునపరెడ్డి యానదిరావు,కూనపరెడ్డి రజనీ,ఒడుగు నగపోతురాజు,ఓడుగు నాంచరయ్య తదితరులు పాల్గొన్నారు.

### అపరిస్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**వజ్రకరూరు:అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండలోని అపరిస్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బంజారా సేవా సంఘం జాతీయ గౌరవాధ్యక్షుడు ఎస్. కె కేశవ నాయక్ అన్నారు. శుక్రవారం మండల ఇంజనీరింగ్ మణి భూషణ్, గ్రామ కార్యదర్శి మురళీకృష్ణను సందర్శించి, 2021లో అంగన్వాడీ భవనాన్ని అనుమతి లేకుండా నెల మట్టం చేయడం, ఒకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలను విమర్శించారు.

## మానవ హక్కుల ఉద్యమకారులు దివంగత సాయిబాబాకు బీబీఏ ఘన నివాళి



**విజయవాడ, అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**బి బి ఏ హాల్ లో మానవ హక్కుల ఉద్యమకారుడు, విద్యావేత్త, రచయిత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కీర్తిశేషులు జి ఎన్ సాయిబాబా సంతాప సభలో ఇటీవల జరిగిన వారి మరణానికి చింతిస్తూ న్యాయవాదులు కొద్ది నిమిషాలు మౌనం పాటించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బిబిఎ ఉపాధ్యక్షులు శర్మ , ప్రధాన కార్యదర్శి ఆరిగల శివరామ ప్రసాద్ రాజా, అయ్యల రాంప్రసాద్ సంపర శ్రీనివాసరావు, విటల్, బూసి సతీష్, అబ్దుల్ రజాక్, జడి క్లాడియా చక్రవర్తి, ప్రతాప్ కుమార్ సీనియర్, యువ మరియు మహిళా న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు సాయిబాబా చేసిన ఉద్యమాలు, ఆయన పొందిన ఇబ్బందులు, మానవ హక్కుల కోసం ఆయన చేసిన నిరంతర సేవలను శ్లాఘించారు..

## రెండు టిప్పర్లను ధ్వంసం చేసిన దుండగులు



**పామిడి: అక్టోబర్ 18 (వార్తా ప్రభ)**పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో నివాసం ఉండే చిన్న నరసింహుడు అనే వ్యక్తికి చెందిన రెండు టిప్పర్లను శుక్రవారం గ ు ర ్ తు తె లి య ు ని దుండగులు పాక్షికంగా ధ్వంసం చేశారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రెండు టిప్పర్లను తనకు చెందిన స్థలంలో పార్క్ చేసి ఉంచగా కొందరు దుండగులు టిప్పర్లను ధ్వంసం చేసినట్లు బాధితుడు వాపోయాడు. కాగా ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## విజయవాడ వరదలలో అహర్నిశలు శ్రమించిన మున్సిపల్ కార్మికులకు ఒక నెల జీతం అదనంగా చెల్లించాలి

- కనీస వేతనం చట్టం అమలు చేయాలి
- విజయవాడ నగర సీపీఐ కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరాన్ని చిన్నాభిన్నం చేసిన బుడమేరు వరదలలో పగలు, రాత్రి శ్రమించిన పారిశుద్ధ్య కార్మికులకు ఒక నెల జీతం బోనస్లి గా చెల్లించాలని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావులి డిమాండ్ చేశారు. శుక్రవారం 59వ డివిజన్ సింగ్ నగర్ శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ లో ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల కోసం శ్రమిస్తున్న ఏఐటియుసి కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతున్నదని అన్నారు. కార్మికులు సాధించుకున్న ప్రతి రాయితీలో ఏఐటీయూసీ కృషి ఉందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె. ఆర్. ఆంజనేయులు, నాయకులు బుద్దె రాజా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జెక్కి జేమ్స, తుపాకుల నాగేశ్వరారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కు కో- ఆప్షన్ సభ్యుడు నాగుల్ మీరా శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన సునీత శర్మను కో ఆప్షన్ సభ్యుడు పఠాన్ నాగుల మీరా మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలకు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఎంపీడీవో వివరించారు నాగుల్ మీరా పారిశుధ్యం మంచినీటి సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. తప్పకుండా ప్రజా ప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని సునీత శర్మ నాగుల్ మీరా కు తెలిపారు.

## ఈరోజు మరమ్మత్తులు

### కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేత.

**ముదినేపల్లి అక్టోబర్ 18(వార్తా ప్రభ)**ఈరోజు అనగా 19/10/2024 శనివారం ఉదయం 8:00 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణముగా 33/11 కె.వి ముదినేపల్లి, చిగురుకోట, పెదపాలపర్రు సబ్ స్టేషన్స్ పరిధిలోని ముదినేపల్లి, అన్నవరం, గురజ, పెనుమల్లి, సంకర్షణపురం, పెయ్యేరు, దాకరం, పేరూరు, తేరగూడెం, వడాలి, చిగురుకోట, పెదకామనపూడి, చినకామనపూడి, బొమ్మినంపాడు, పెదపాలపర్రు, చినపాలపర్రు, కోడూరు, రెడ్డిపూడి, రాఘవాపురం, చౌటపల్లి, కల్వపూడి గ్రామంనకు సంబందించిన గృహ, వాణిజ్య మరియు ఆక్వా విద్యుత్ వినియోగదారులకు పైన చెప్పబడిన సమయములో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున ఆయా గ్రామాల ప్రజలందరు సహకరించవలసిందిగా గుడివాడ డివిజన్ ఇంజనీర్ జి. బి శ్రీనివాసరావు,మరియు విద్యుత్ శాఖ, ఏపీ సీపీడీసీఎల్, ముదినేపల్లి వారు తెలియజేసినారు.

## రాచపట్నం గ్రామంలో సిసి రోడ్ల శంఖుస్థాపన చేసిన కూటమి నాయకులు



**కైకలూరు అక్టోబర్ 18 (వార్తా ప్రభ)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన పల్లె పండుగ – వారోవాల సందర్భంగా కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలతో రాచపట్నం గ్రామంలో నరేగా నిధులతో మంజూరైన సీసీ రోడ్లు కు శంఖుస్థాపన చేసిన ఎన్డీయే కూటమి నాయకులు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు, అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెలకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని,గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు ప్రవేశ పెట్టి గ్రామాల రూపురేఖలు మార్చడం అభినందనీయం అని,గ్రామాల్లోని ప్రతి అవసరతను గుర్తించి వాటిని తీర్చే విధంగా కృషి చేయడం చాలా ఆనంద దాయకం, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి ప్రజలకు మంచి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## డిఎస్పి ని కలిసిన ఎన్డీఏ కూటమి నాయకులు:

**పుట్టపర్తి అక్టోబర్ 18 (వార్తా ప్రభ)**డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ ని శుక్రవారం ఎన్డీఏ కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛమిచ్చి దుశాల్వాతో సత్కరించారు.

# రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ కర పత్రిక ఆవిష్కరణ



**వలిగొండ: అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**అక్టోబర్ 27,28 న పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ వర్క్ షాప్ కరపత్రికను విడుదల చేశారు.మండల కేంద్రంలో అదేవిధంగా దుప్పల్లి గ్రామంలో ఏఐవైఎఫ్ కరపత్రం ఆవిష్కరించి ఈ సందర్భంగా ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ భారతదేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో నిరుద్యోగ సమస్య అధికమయిందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడం మూలంగానే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని వారు విమర్శించారు. ఉపాధి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేవని వారు అన్నారు. పాలకులు ఎంతసేపటికీ ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారీ వ్యవస్థలపైనే ఆధారపడటం ద్వారా దేశ ఆర్థిక సమతుల్యత సాధ్యం కాదని వారు అన్నారు. ఈ చర్యల మూలంగా దేశంలో గత 10సంవత్సరాలుగా వందలాది ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయని, దేశంలో రోజురోజుకూ నిరుద్యోగ సైన్యం పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలలో 6 లక్షల మంది విద్యార్థులు,262 ఇంజనీరింగ్ కళాశాలలో ఒక లక్ష ఇరవై వేల మంది విద్యార్థులు,200 పీజీ కళాశాలలో 20 వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు అని అన్నారు ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని 7700 కోట్ల కు పైగా బకాయిలు చెల్లించాలి డిమాండ్ చేశారు.వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తున్నదని విమర్శించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్,ఎండి షాబుద్దీన్ మేడి దేవేందర్,మారోజు నరసింహ చారి, మెట్టు లక్ష్మీనారాయణ, కన్నబోయిన పృథ్వి,ఎల్లంకి చంద్రశేఖర్,వీరస్వామి,ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# "గోదావరి జలాలు బిక్కేర్ వాగులోకి తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ దే" ఎమ్మెల్యే మందుల సామేలు





**అడ్డగూడూరు: అక్టోబర్ 18 (వార్త ప్రభ)**బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు పారించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని జానకిపురం బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు ప్రవేశించడంతో చెక్ డ్యామ్ వద్ద గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ కు జానకిపురం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రైతులు ఏర్పాటుచేసిన ఎడ్ల బండిని నడుపుతూ రైతులతో కలిసి ఎమ్మెల్యే మందుల సామేలు బిక్కేరు వాగు వద్దకు చేరుకున్నారు . అనంతరం ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ... బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు రావడంతో బిక్కేరు పరిసర ప్రాంతంలో ఉన్న 25 గ్రామాల ప్రజలకు నీళ్లు అందుతున్నాయన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో తను గెలవకుంటే ఈ ప్రాంతానికి గోదావరి జలాలు వచ్చేవే కాదన్నారు. గత పాలకులు ఈ ప్రాంతంలో ఉన్న ఇసుకన తరలించడం తప్ప పది సంవత్సరాలు ఏమి చేసింది లేదన్నారు. ఇక్కడ ప్రాంతం అంతా ఎడారిగా మారేది అన్నారు. చిన్న పడిశాల, ధర్మారం, అనంతారం బిక్కేరు వాగులలో చెక్ డ్యాములు నిర్మించడం నీళ్లు స్టోరేజ్ అయి పొంగిపొర్లుతున్నాయన్నారు. గోదావరి జలాలతో మోత్కూర్,అడ్డగూడూర్ ప్రాంత రైతులందరికీ వ్యవసాయ రంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి పంట కూడ పండుతుందన్నారు .అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి లో 310 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మోత్కూర్ లో డిగ్రీ కాలేజీ,అడ్డగూడూరులో ఐటిఐ కాలేజీ , పతాంజలి ఫ్యాక్టరీని అతి త్వరలో ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్. కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, అడ్డగూడూర్ ఇంచార్జ్ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ ఉపేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హైకోర్టు అడ్వకేట్ కోట విద్యాసాగర్ రెడ్డి, పాశం సత్యనారాయణ,ఇటికాల చిరంజీవి, కొమ్మిడి ఉపేందర్ రెడ్డి. వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సైదులు, గూడెపు పాండు,బాలెంల సాగర్, పూలపల్లి సోమిరెడ్డి,చుక్క యాదగిరి, కడారి రమేష్, ననుబోతు సమ్మయ్య, బాలెంల సురేష్, అంబాటి యాకన్న, గూడెపు బాబు, బాలెంల రమేష్, బాలెంల జనార్ధన్, అంబాటి అశోక్, గోకరి కృష్ణ, ననుబోతు బిక్షం, గదగూటి లలిత,రవి, అంజయ్య, సతీష్ రెడ్డి, నరేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బర్త్ డే బ్యూటీ.. మూడు భాషల్లోనూ మొదట అట్టర్ ఫ్లాప్



నటుడు సురేష్ కుమార్, నటి మేనక వారసురాలు అయిన కీర్తి సురేష్ టాలీవుడ్, కోలీవుడ్‌లో ప్రస్తుతం టాప్ స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా ఈమె చేసిన మహానటి సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా వల్ల పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా నటిగా అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ప్రస్తుతం ఇండియాలో అత్యధిక క్రేజ్ ఉన్న హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉన్న కీర్తి సురేష్ కెరీర్ ఆరంభంలో మాత్రం తీవ్రమైన ఒడిదొడుకులు ఎదుర్కొంది. (17-10-24) కీర్తి సురేష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆమెకు సంబంధించిన పలు విషయాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులు షేర్ చేసుకుంటూ ఉన్నారు. ఆ విషయాలు పక్కన పెడితే కెరీర్ ఆరంభంలో కీర్తి సురేష్ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనే విషయం గురించి ఇప్పుడు చూద్దాం. కీర్తి సురేష్ తల్లితండ్రి ఇద్దరూ ఇండస్ట్రీకి చెందిన వారే అవ్వడంతో బాల నటిగానే ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. కెరీర్ ఆరంభంలో అందరి దృష్టిని ఆకర్షించింది. మలయాళంలో కీర్తి సురేష్ మొదటి సినిమా చేసింది. మోహన్‌లాల్ హీరోగా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. దాంతో హీరోయిన్‌గా మొదటి ఫ్లాప్ ను కీర్తి సురేష్ మూట కట్టుకుంది. మోహన్‌లాల్ సినిమాలో నటించడానికి ముందు రెండు మూడు సినిమాలు ప్రారంభం అయి కొన్నాళ్ల షూటింగ్ తర్వాత ఆగిపోయాయి. దాంతో కీర్తి సురేష్ ను ఐరెన్ లెగ్ అంటూ కొందరు విమర్శించడం మొదలు అయింది. అదే సమయంలో తమిళంలో ఒక సినిమా చేసింది. ఆ సినిమాతో తమిళ ప్రేక్షకులు కీర్తి సురేష్ ను హీరోయిన్‌గా అంగీకరించలేదు. ఆ సినిమా సైతం అట్టర్ ఫ్లాప్ అయింది. దాంతో ఐరెన్ లెగ్ ముద్ర మరింతగా పడి పోయింది. దాంతో కీర్తి సురేష్ టాలీవుడ్ లో సినిమా ప్రయత్నం చేసింది. తెలుగు లో కీర్తి సురేష్ రెండు జళ్ల సీత లో నటించింది. ఆ సినిమా సైతం వాయిదా పడుతూనే వచ్చింది. ఆ సినిమా విడుదల కాకపోవడంతో కీర్తి సురేష్ కి మూడు ఇండస్ట్రీలోనూ నిరాశే మిగిలింది. అసలు ముందు కీర్తి సురేష్ హీరోయిన్‌గా నిలదొక్కుకునే అవకాశం ఉందా అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. కీర్తి సురేష్ హీరోయిన్ గా పనికి రాదని, ఆమెను ఐరెన్ లెగ్ అంటూ విమర్శించిన వారే మహానటి సినిమాతో అభిమానులు అయ్యారు. అంతకు ముందు ఆ తర్వాత సైతం కీర్తి సురేష్ నుంచి మంచి సినిమాలు వచ్చాయి. జాతీయ అవార్డ్ స్థాయి నటి కీర్తి సురేష్ అంటూ ఇప్పుడు ప్రశంసలు దక్కించుకుంటుంది. అందుకే కీర్తి సురేష్ పేరుకు తగ్గట్లుగా కీర్తిని దక్కించుకుని పాన్ ఇండియా రేంజ్‌లో దూసుకు పోతుంది.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కై ఓటు తప్పని సరిగా నమోదు చేయాలి..

**-టిపియుఎస్ పూర్వ ఉపాధ్యక్షులు బందారపు లింగస్వామి**




**వలిగొండ: అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉమ్మడి వరంగల్ -ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు యాదాద్రి-భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో లెక్చరర్లు, ఉపాధ్యాయులను తమ ఓట్ల ను నమోదు చేసుకోని జాతీయ వాదులకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది.ఉద్యోగుల మరియు ఉపాధ్యాయు ల హామీల అమలు లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు అధ్యాపకులు,ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని ఎపియుఎస్, టిపియుఎస్ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు బందారపు లింగస్వామి గౌడ్ కోరారు. ఓటు నమోదు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ప్రముఖ్ దంతూరి సత్తయ్య,మండల ప్రముఖ్ తొర్రునూరి కృష్ణ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత్ కుమార్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ సుంకోజు భాస్కర్,బిజెపి మాజీ మండల అధ్యక్షులు శీలోజు శ్రీరాములు,మైసోళ్ల రామనర్సు,లెక్చరర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రేస్ సెంటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన




**ములుగు అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** పైలట్ ప్రాజెక్టుగా అంగన్ వాడి సెంటర్ లలో కొత్తగా క్రస్ సెంటర్ ల ఏర్పాటును వెంటనే విరమించుకోవాలని ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ లతో ఆందోళన ధర్నా నిర్వహించారు, అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ఏఓకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ, క్రస్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా బాలల సంరక్షణ పేరుతో జిల్లాలో40 అంగన్ వాడి సెంటర్లను సెలెక్ట్ చేసి క్రస్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమవుతున్నారని ఆయన అన్నారు, ప్రమోషన్ పొందిన అంగన్ వాడి టీచర్లకు పెంచిన జీతాన్ని వెంటనే ఇవ్వాలని.క్రస్ సెంటర్లను అమాలు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈకార్యక్రమంలో అంగన్ వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క, ప్రేమ కుమారి, జమునారాణి, రమాదేవి, ధనలక్ష్మి, సూరమ్మ, సరిత, వెంకటరమణ, పుష్ప, వనమాల,రుక్మిణి, రత్నకుమారి, భిక్షావతి, వెంకటేశ్వరి, రజిత, సరస్వతి, టీచర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులపై అర్జెడికి ఫిర్యాదు

- వింత పోకడల అధికారులపై చర్యలు తీసుకోండి
- యుఎస్పిసి నేతల డిమాండ్



**జగిత్యాల, అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**స్కూల్ కాంప్లెక్స్ సబ్జెక్టు టీచర్ల సమావేశంలో, పి ఆర్ టి యు సమావేశల్లో అధ్యక్షునికి డి సి ఈ బి సెక్రటరీ సన్మానించడం, జిల్లా సైన్స్ అధికారి తీరు, ఇద్దరు ఎంఈవో ల తీరు అక్షేపనియకంగా ఉందని విరిపై చర్యలు తీసుకోవాలని యూ ఎస్ పిసి నాయకులు వరంగల్ అర్జెడి కి ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లాలో ఈ మధ్యనే పి ఆర్ టి యు జిల్లా సర్వ సభ్య సమావేశంలో జగిత్యాల రూరల్, గొల్లపల్లి మండల విద్యాధికారులు, జిల్లా డిసీ ఇబి సెక్రటరీ,జిల్లా సైన్స్ అధికారి బ్యాడ్జీలు, సంఘం కండువాలు ధరించి పాల్గొనడం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్కూలు కాంప్లెక్సు సబ్జెక్టు ఉపాధ్యాయుల సమావేశంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన వ్యక్తికి డి సి ఇ బి సెక్రటరీ మనోహర చారి ప్రభుత్వ శిక్షణ కార్యక్రమంలో సన్మానం చేయడం నిబంధనలకు విరుద్ధం అనిఅన్నారు. ఇలాంటి చర్యలు విద్యారంగంలో పెను పోకడలకు దారి తీస్తాయని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని యు ఎస్ పి సి పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టి ఎస్ యు టి ఎఫ్ అధ్యక్షులు తీరుకోవెల శ్యామ్ సుందర్, డిటీఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, బిటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల శంకర్ బాబు, టిపి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం, టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ పాల్గొన్నారు.

# కష్టమర్లకు నాణ్యమైన పెట్రోల్ ను అందించాలి.

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.**

**పాల్వంచలో శుభ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన కొత్వాల.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ, అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి),** కష్టమర్లకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను అందించాలని డి సీ ఎమ్ ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కుంటినాగుల గూడెం లో ఏర్పాటు చేసిన శుభ ఫిల్లింగ్ స్టేషన్ ను శుక్రవారం కొత్వాల ప్రారంభించారు. శుభ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు ముప్పాళ్ళ పద్మ, జాస్తి ధనలక్ష్మి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభ పూజలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి సామాన్యుడికి కూడా వాహనం నిత్యా వసరమైన పరిస్థితులలో క్వాలిటీ, క్వాంటిటీ ముడి సరుకును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి జె పీ నాయకులు రంగా కిరణ్, పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, కందుకూరి రాము, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, పులి సత్య నారాయణ, పిట్టల రాము, మాలోత్ కోటి నాయక్, శాంతి వర్ధన్, అజిత్, సామా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షల కొరకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

**సిద్దిపేట అక్టోబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి), :**నవంబర్ 17, 18 తేదీల్లో జరగనున్న గ్రూప్ 3 పరీక్షల కొరకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు జరగాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి గ్రూప్ 2, 3 పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 మరియు డిసెంబర్ 15న గ్రూప్ 2 పరీక్ష కొరకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు జరగాలని ఆయన పేర్కొన్నారు. ఇందుకు రీజనల్ కో ఆర్డినేటర్లు, పోలీస్ నోడల్ అధికారులను నియమించాలని, వివిధ శాఖల ద్వారా అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. స్ట్రాంగ్ రూం కొరకు జిల్లాలోని ట్రెజరీ, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఇన్సిస్ట్యూషన్లనో అనువైన కేంద్రాలను గుర్తించాలని అదేవిధంగా పరీక్షా కేంద్రాలను పరీక్షించి అక్కడి పరిస్థితులను గురించి నివేదిక అందించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎటువంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ, జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 13500 మంది అభ్యర్థుల కొరకు 37 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, స్ట్రాంగ్ రూంను కూడా గుర్తించడం జరిగిందని, జిల్లాలో గ్రూప్ 3, గ్రూప్ 2 పరీక్షలను పగడ్బాందిగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా యువనేత జనంపల్లి ఆరుష్ జన్మదిన వేడుకలు.




**కూకట్ పల్లి అక్టోబర్18(వార్తప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మనవడు చిరంజీవి జనంపల్లి యువ టైగర్ ఆరుష్ జన్మదిన వేడుకలు వెల్ఫేర్ కమిటీ సభ్యులు పలువురినీ శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం వారి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ కమిటీ సభ్యులు కాలనీవాసుల సమక్షంలో వేడుకలు నిర్వహించు కోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. నదీపై వంతెన ఎంత అవసరమో ప్రజలకు ప్రభుత్వానికి పత్రిక సోదరులు చాలా ముఖ్యమని, అలాంటి వారికి మా మనవడి పుట్టిన రోజు సందర్భంగా సుమారు 15 మందికి సన్మానం చేయడం మా అదృష్టంగా భావిస్తూ వచ్చిసిన కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు పేరు పేరునా మా మనవడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో మా మనవడికి ఆరోగ్య, విద్య, ఐశ్వర్యాలు మంచి గుణగణాలు కల్పించాలని ఆ భగవంతుని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, కమిటీ సభ్యులు శ్రీధర్,జి ప్రసాద్,కిషోర్, వెంకటేశ్వరరావు,పి సూర్యనారాయణ,రవి కిరణ్ , సూర్యనారాయణ,పురుషోత్తం, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నతం గా ఎదగాలి

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 18 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాయ్-అలుక్కాస్ సంస్థ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.జాయ్-అలుక్కాస్ వారు జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు అక్షరాల రూ. 2,52,500/- రూపాయల నిధులతో కంప్యూటర్లు, ఫర్నిచర్ తదితర సదుపాయాలను సమకూర్చారారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు సమక్షంలో జాయ్-అలుకాస్ చందానగర్ బ్రాంచ్ మేనేజర్ రతీష్,అకౌంట్ మేనేజర్ ప్రశాంత్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ..పేద విద్యార్థులు చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ జాయ్ అలుక్కాస్ వారు మంచి ఆలోచన తో ముందు రావడం చాలా సంతోషకరమైన విషయమని వారిని అభినందించారు.విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం రత్నప్రభ,ఉపాధ్యాయులు భాస్కర్ యాదవ్,బల్వంత్ రెడ్డి,వీరేశం,లక్ష్మి,ఉదయ కుమారి,కరుణ,ధనలక్ష్మి, రవీందర్,శ్రీనివాస్ మరియు సందయ్య నగర్ ప్రెసిడెంట్ బస్వరాజ్,నెహ్రూనగర్ బస్తీ ప్రెసిడెంట్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సిఐ కి శుభాకాంక్షలు తెలిపిన. కుమార్ యాదవ్



**కూకట్ పల్లి,అక్టోబర్16(వార్తప్రభ):**జగద్గిరిగుట్ట సీఐగా నూతనంగా నియమితులైన సిఐ కే. నరసింహ ని శుక్రవారం ఏడు డివిజన్లకు సెంట్రింగ్ యూనియన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి జగద్గిరిగుట్టలో నివాసం ఉంటూ చిన్నాచితక పనులు చేసుకునే సెంట్రింగ్ కార్మికుల పట్ల పోలీస్ అధికారులు సానుకూలంగా స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కే.కృష్ణ, కేశవులు,దుబాయ్ రాజు, బాలస్వామి,రెడ్డి,సెంట్రింగ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా త్రిశక్తి ఆలయంలో 'పౌర్ణమి పూజ'

**కోరుట్ల అక్టోబర్ 18(వార్తప్రభ):** కోరుట్ల గణేష్ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో 'పౌర్ణమి పూజ'అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణేష్ నవదుర్గా మండలి ఆద్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో నిర్వహించిన దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సహకరించిన దాతలు, మిత్రులను సత్కరించారు. అనంతరం అమ్మవారి ఓడి బియ్యంతో అన్నప్రసాదం వితరణ జరిపారు. ఈ సందర్భంగా గణేష్ నవదుర్గా మండలి అద్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ ప్రతీ ఏటా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం కోజాగిరి పౌర్ణమి సందర్భంగా 'పౌర్ణమి పూజ' నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవాలకు సహకరించినఅందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, సహాయ కార్యదర్శి పోతని రాజేశం, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు కటుకం గంగారాం, సంకు అశోక్,కస్తూరి రాజేశ్వర్, గాజుల రమేష్, వేముల నందీశ్వర్, కార్తీక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే నానాజీ





**కాకినాడ రూరల్,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గంగనాపల్లి, చీడిగ, ఇంద్రపాలెం గ్రామాల్లో రూ.2.10 కోట్ల ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న పలు సిమ్మెంట్ రోడ్లు, డ్రైనేజీలు, కనెక్టింగ్ లింక్ రోడ్ల నిర్మాణ పనులకు కూటమి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస బాబా, శిరంగి శ్రీనివాసరావు, తడాల అబ్బు, మహేష్ కుమార్, పితాని అప్పన్న, వాసంశెట్టి అంజిబాబు, కౌజు నెహ్రూ, మాసుమేను గంగయ్యలతో కలసి భూమి పూజా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 22న నిర్వహించిన గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రూ. 12.36 కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. గ్రామాల్లో జరుగుతోన్న పనుల్లో ప్రజాభాగస్వామ్యం ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ కరప మండల అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు,గంగనాపల్లి సర్పంచ్ గీసాల మహాలక్ష్మి, ఎంపీడీవో పసపులేటి సతీష్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు కే శ్రీనివాసరావు, గోవిందరాజులు, శివ ప్రసాద్, నాయకులు ముమ్మిడి రాధాకృష్ణ, పాండ్రంకి రాజు, పెంకె గోవిందు, గుత్తుల చిన్ని, దొమ్మేటి వెంకటరమణ, పందూరు జయకృష్ణ, సరిదే నాగ హరినాథ్ తదితరులు ఉన్నారు.

# బెంగళూరు, చెన్నై ఎయిర్ పోర్టుల సుందరీకరణకు ధీటుగా గన్నవరం ఎయిర్ పోర్ట్

● బ్యూటిఫికేషన్ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ





**హనుమాన్ జంక్షన్, గన్నవరం,,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు నుండి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు చేపట్టనున్న గ్రీనరీ సుందరీకరణ పనులకు అలాగే ఎయిర్ పోర్ట్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల వద్ద సుందరికరణ అభివృద్ధి పనులకు శుక్రవారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేశారు. పనుల ప్రారంభించడానికి సహకరించిన ఆంధ్ర ప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ అధికారులను ఆయన శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎంతోమంది విదేశీయులు పారిశ్రామికవేత్తలు ప్రముఖులు వస్తుంటారని అటువంటివారు ప్రయాణించే రోడ్డు మార్గంలో గ్రీనరీ సరిగా లేని పరిస్థితి నెలకొందని అన్నారు. అలానే గన్నవరం విజయవాడ మార్గంలో ఫుట్ పాత్ రైలింగ్ లు పాడైపోయిన పరిస్థితి ఉందని చెప్పారు. ప్రముఖులు ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎటువంటి ప్రమాణాలు ఉండాలన్న విషయంలో అధికారులను సమన్వయం చేయడానికి ఎక్కువ సమయం పట్టిందని అన్నారు. కేసరపల్లి నుండి గన్నవరం ఎయిర్ పోర్ట్ వరకు 15 వేల చదరపు అడుగులలో గ్రీనరీ బ్యూటిఫికేషన్ పనులను చేపట్టామని 15 రోజుల్లో ఈ పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి చిన్న ఆవుటపల్లి వరకు గ్రీనరీ బ్యూటిఫికేషన్ పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. బెంగళూరు చెన్నై ఎయిర్ పోర్ట్ ల వద్ద ఉన్న బ్యూటిఫికేషన్ కు దీటుగా గన్నవరం ఎయిర్ పోర్ట్ ను తీర్చిదిద్దుతామని చెప్పారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో ఎకరం 16.5 లక్షలకే పారిశ్రామికవేత్తలకు భూములను కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మల్లవల్లిలో 426 పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయించారని 18 మాసాల్లో పనులు ప్రారంభించకపోతే భూములు వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా గన్నవరం ఎయిర్ పోర్ట్ ఎదురుగా ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో పది ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్ ను , 2.5 ఎకరాల్లో ప్రభుత్వ గెస్ట్ హౌస్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరినట్లు వెల్లడించారు. ట్రిపుల్ ఐటీ ను గన్నవరం తీసుకువచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, చిన్నాల చిన్నా, దుట్టా శివన్నారాయణ, చలసాని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి బాబురావు , , గూడవల్లి నరసింహారావు , దొంతు చిన్నా , మెడేపల్లి రమ , ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష్ కార్పొరేషన్ ఎండి రాజశేఖర్ రెడ్డి , ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష్ కార్పొరేషన్ జీఎం దయాకర్ బాబు , ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష్ కార్పొరేషన్ పిన్సిపల్ ల్యాండ్ స్కేప్ అర్కిటెక్ సత్యనారాయణ , ఎన్.హెచ్.ఏ.ఐ పిడి విజయవాడ శ్రీధర్ రెడ్డి , వెటర్నరి కళాశాల ప్రిన్సిపాల్ పివిఎస్ కిషోర్ , డిపిఓ అరుణ , ఎమ్మార్వో శివయ్య , గన్నవరం సీఐ శివ ప్రసాద్ ఇతర అధికారులు , కూటమి నేతలు , నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి - నోడల్ అధికారి ఎం భాస్కరరావు



**మచిలీపట్నం,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకాన్ని అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకుని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చెబుతున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన వారికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరాతో పాటు మిగులు విద్యుత్తుకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. దీనివల్ల లబ్ధిదారులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రజలందరికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని మంచి ఆలోచనతో 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇచ్చే ఏర్పాటు చేసింది. ఇందుకోసం ప్రజలందరూ ఈ పథకాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలన్న ఆలోచనతో ప్రభుత్వం కృష్ణ ఎన్టీఆర్ జిల్లాలకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించింది. ఇప్పటివరకు బందర్ డివిజన్ కు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేసిన ఎం భాస్కరరావు ను నోడల్ అధికారిగా ప్రభుత్వం నియమించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భాస్కరరావు అందరినీ కలిసి పీఎం సూర్య ఘర్ పథకాన్ని వివరిస్తున్నారు. ఎనర్జీ అసిస్టెంట్ల సహకారంతో ఇప్పటివరకు జిల్లాలో 1200 మంది పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో ఇప్పటికే 142 మంది వినియోగదారులకు గ్రిడ్తో అనుసంధానం చేశారు. అందులో 102 మంది వినియోగదారులకు సబ్సిడీ కూడా అందజేశామని నోడల్ అధికారి భాస్కరరావు చెప్పారు. దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను నేరుగా కలుసుకొని పీఎం సూర్య ఘర్ పథకం గురించి వివరించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేస్తున్నామన్నారు. ఈ పథకం గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించడానికి కర్తవ్యం నిర్వహణలో ఉన్నామని భాస్కరరావు చెప్పారు. కాగా పెడన అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటికి ఈ సోలార్ ప్యానలను బిగించడం అవుతోందని నోడల్ అధికారి భాస్కరరావు చెప్పారు.

# థామస్ అల్వా ఎడిసన్,విశ్వనాథ సత్యనారాయణ ల వర్ధంతి నివాళులు



**కృత్తివెన్ను,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన థామస్ ఆల్వా ఎడిసన్ కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ హెచ్ ఎమ్ యేసు పాదం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1878 లో మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు ను కనుగొన్న గొప్ప అమెరికన్ శాస్త్రవేత్త అని అలాగే టైప్ రైటర్,ఎలక్ట్రిక్ పెన్,గ్రామ ఫోన్ మొదలైన పరికరాలను కనిపెట్టిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు.అలాగే కృష్ణా జిల్లా వాసి కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ తొలి జ్ఞాన పీఠ్ అవార్డు గ్రహీత అని 20 వ శతాబ్దంలో సాంప్రదాయ సాహిత్యానికి పెద్ద దిక్కు అని ఆయన వ్రాసిన కావ్యములు కవితలు కథలు నాటకములు చరిత్రలు ప్రయోగాలు,విమర్శలు వ్యాసములు మొదలగునవి జగమెరిగినవి. ఈయన రచనల్లో వేయి పడగలు కిన్నెరసాని పాటలు ఆంధ్ర పౌరుషము రామాయణ కల్పవృక్షం మొదలగు పేరెన్నిక గన్న వని కొనియాడారు. ఈ కార్య క్రమంలో యేసు బాబు జె రాజ్య లక్ష్మి మురళీ కృష్ణ జి రాజ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

● నక్క రంజిత్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు







**గుంటూరు,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మన భారతీయ సంస్కృతిలో అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తుంటాము. అలాంటి అన్నం దొరకని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారు. వారికి ఒక పూటైనా సరే అన్నం ఏర్పాటు చేసినట్లయితే వారి ఆకలి తీర్చిన వారవుతాము అని ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ అన్నారు. నక్క రంజిత్ రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక నాయుడు పేట లోని డంపింగ్ యార్డ్ లో సుమారు వందమంది పైగా నివసిస్తున్న పేద ప్రజలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం మరియు కె.బి.ఆర్ పిల్లల ఆశ్రమం లో భోజనం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగినది. ట్రస్ట్ సభ్యులు పేదలు నివసిస్తున్న పలు ప్రదేశాలను ఎంచుకొని అక్కడ వారికి భోజనం ఏర్పాటు చేయడం వల్ల చాలా సంతృప్తి కలుగుతుంది అని, ఈ విధంగా చేస్తున్న అన్నదాన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం నాయుడుపేట డంపింగ్ యార్డ్ లో ని పేదలకు అన్నదానం తో పాటుగా ఒక్కొక్క ఇంటికి ఐదు కేజీలు బియ్యం, రాబోయేది చలికాలం కాబట్టి దుప్పట్లు మరియు కొన్ని నిత్యవసరాలు వారికి అందజేయడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు కోనంకి మురళీకృష్ణ యాదవ్ తెలియజేశారు. నిరుపేదలకు ఆహారం అందించడం, పలు గ్రామాలకు మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం, విద్య రంగం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యా ఉపకరణాలను అందించడం మరియు మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడం పలు కార్యక్రమాలు ట్రస్ట్ తరపున జరుగుతున్నాయని ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మెదిగల సురేష్, మోటివేషనల్ స్పీకర్ శరత్, ట్రస్ట్ వాలంటీర్లు కుమారస్వామి, ఉమేష్ చంద్ర, కృష్ణ తేజ, శ్రీకాంత్ రెడ్డి, సాయి, యశ్వంత్, కృపాకర్, తరుణ్ మరియు కోటి పాల్గొన్నారు.

# ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమంపై దృష్టిపెట్టండి

● పథకం అమలుకు అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయండి ● జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా



**విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** పదిహేనేళ్లకు పైబడిన వారిలో నిరక్షరాస్యులను గుర్తించి.. వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత పెంపొందించేందుకు ఉద్దేశించిన ఉల్లాస్ (అండర్‌స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమం అమలుపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమం అమలుపై నిధి మీనా.. పాఠశాల విద్య, వయోజనవిద్య, డీఆర్‌డీఏ, గ్రామ–వార్డు సచివాలయాలు, ఐసీడీఎస్‌బీ సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిసారించాయని, పథకం లక్ష్యాల సాధనకు అధికారులు కృషిచేయాలని సూచించారు. నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని ఆయాలు, కుక్‌లు, హెల్పర్లు, నైట్ వాచ్‌మ్యాన్లు, అంగన్వాడీ సహాయకులు తదితరులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. ఇందుకు జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన, మండల స్థాయిలో ఎంపీడీవో ఛైర్మన్‌గా కమిటీలు పనిచేస్తాయన్నారు. వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం మూడేళ్లపాటు జరుగుతుందని, తొలిదశలో జిల్లాలో ఏడువేల మంది లబ్ధిదారులను గుర్తించి, అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. తొలుత విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వీవోఏ), క్లస్టర్ కోఆర్డినేటర్ల ద్వారా సమగ్ర సర్వే జరిపి లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. అదే విధంగా ప్రతి పదిమందికి ఒక వాలంటీర్ టీచర్‌ను గుర్తించాల్సి ఉందన్నారు. అనంతరం జిల్లాస్థాయిలో, మండలస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, నవంబర్ నుంచి సాయంత్రం సమయంలో రెండు గంటల పాటు తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తరగతులు పూర్తయిన తర్వాత ఎన్‌ఐవోఎస్/ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అసెస్‌మెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పథకం అమల్లో ప్రతిభచూపిన వారికి తగిన గుర్తింపు కూడా ఉంటుందన్నారు. సమాజ శ్రేయస్సు లక్ష్యంగా అమలవుతున్న ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, యువత తదితరులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. సమావేశంలో ఉల్లాస్ కార్యక్రమ నోడల్ అధికారి జి.ప్రసాద్‌రావు, ఏపీవో ఎం.సింగయ్య, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావుబీ గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మంచి శకునములే !



**విస్సన్నపేట,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** పూర్వ వైభవాన్ని పొందేందుకు సమకాలీన రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులను అంచనా వేస్తూ గెలుపే లక్ష్యంగా ఒక రాజకీయ పార్టీ రాబోయే గ్రామ, మండల ,జడ్పీ ఎన్నికలకు పావులు కదుపుతున్నట్లుగా విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇచ్చిన మాటను చేసిన వాగ్దానాలను ఇప్పటికీ నెరవేర్చక పోవడం ప్రజలు ఎదురు చూస్తున్నారని రాబోయే గ్రామపంచాయతీ ,మండల ప్రజా పరిషత్ ,జిల్లా పరిషత్ తదితర ఎన్నికలలో ఓటరు దేవుళ్ళ ఆశీస్సుల కొరకు సంబంధిత రాజకీయ పార్టీ శ్రేణులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అంచనా వేస్తున్నట్లు పలువురు అనుకుంటున్నారు. విసన్నపేట మండలంలో బీసీ మరియు ఎస్సీ రిజర్వేషన్ల కోటా వస్తుందని అంచనాతో ఎన్నారై కుటుంబాలతో గెలుపే లక్ష్యంగా గ్రామపంచాయతీ మరియు మండల ప్రజా పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలలో తమ జెండా ఎగరవేసేందుకు పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగిన అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతో నీవు నేర్పిన విద్య ఏ కదా నీరజాక్ష అన్న సందర్భంగా అన్నీ మంచి శకునములే అని సేవా దృక్పథం కలిగిన ఎన్నారై కుటుంబాలను రంగంలోకి దింపుతున్నట్లు సర్వత్రా వినిపిస్తుంది.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ



**గిద్దలూరు, అక్టోబరు 18 (వార్తాప్రభ) :** గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పొదిలికొండ పల్లెలో 10.వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు అవసరమైన హిందీ స్టడీ మెటీరియల్స్ ను హిందీ ఉపాధ్యాయులు మరియు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులు ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వరలక్ష్మమ్మ అధ్యక్షతన శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్స్ ను సద్వినియోగ పరుచుకొని బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష్య సాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. ప్రతి సంవత్సరం తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్స్, ఉచిత పరీక్ష ఫీజులు, విద్యాసామాగ్రి, విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, క్రీడా వస్తువులు, ఆర్థిక సహాయం మొదలైన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వరలక్ష్మమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని దాతను అభినందించగా, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు

# మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ- జర్నల్ ఆవిష్కరణ



**మైలవరం,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** డా.లకిరెడ్డి హనుమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో యంగ్ ఇంటలెక్చువల్ ఈ-జర్నల్ ను కళాశాల విద్య కమిషనర్ మంగళగిరి లో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి కృష్ణ ప్రత్యేక సంచికతో పాటు వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎడిటర్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఏ జి వొ తులసి మస్తానమ్మ హాజరయ్యారు. విద్యార్థుల్లో సృజనాత్మ కతను వెలికితీయటానికి ఇటువంటి జర్నల్ ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎడిటర్ ఇన్ చీఫ్ డాక్టర్ ఇళ్ల రవి మాట్లడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదివే విద్యార్థుల్లో పరిశోదన పద్ధతు లు అలవాటు చేయడం, వారిలో కలిగే సందేహాలను సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ ద్వారా నివృత్తి చేయడం జర్నల్ యొక్క ముఖ్యోద్దేశమని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ డాక్టర్ మెండా దేవానంద్ కుమార్ మాట్లాడుతూ తెలుగు ఇంగ్లీషు భాషల్లో విద్యార్థులు,అధ్యాపకులు రిసెర్చ్ ఆర్టికల్స్ వ్రాయవచ్చునన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ-మ్యాగజైన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి లు డాక్టర్ పి.అనిల్ కుమార్, డాక్టర్ విజయబాబు, డాక్టర్ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, యశ్వంత్ రెడ్డి, రాఘవ రెడ్డి పాల్గొన్నారు.

# నవంబర్ 28 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

● అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి - జెఈవో వీరబ్రహ్మం



**తిరుపతి,అక్టోబరు 18 (వార్తాప్రభ) :** శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు నవంబరు 28 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి జెఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి అమ్మవారి ఆలయం, పుష్కరిణి, మాడవీధులు, నవజీవన్ కంటి ఆసుపత్రి సమీపంలోని ఖాళీ స్థలం, ఘంటసాల సర్కిల్ , హైస్కూల్ పరిసరాలు, పసుపు మండపం, పూడిరోడ్డు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అమ్మవారి మూలమూర్తి దర్శనంతో పాటు వాహన సేవలు వీక్షించేలా టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన పంచమి తీర్థం నాడు విశేషంగా వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, రేణిగుంట, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, గోశాల(పూడి రోడ్డు) వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరిణిలోకి వెళ్లేందుకు, తిరిగి వెలుపలికి వచ్చేందుకు తగిన విధంగా గేట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. తమిళనాడు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున తమిళంలో సైన్ బోర్డులు సిద్ధం చేయాలన్నారు. టిటిడి సివిఎస్వో శ్రీధర్ మాట్లాడుతూ, అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భద్రతాపరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పంచమి తీర్థం రోజున భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేసే షెడ్లలో, క్యూలైన్లు, పుష్కరిణి వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా తిరుమల నుంచి పసుపు ఊరేగింపు మార్గాలను ముందే పరిశీలించి ఆ మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, డెప్యూటీ ఈవోలు గోవింద రాజన్, గుణ భూషణ్ రెడ్డి , సెల్వం, శివ ప్రసాద్, విజివో సదా లక్ష్మి, అదనపు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సునీల్ కుమార్, ఈఈలు నరసింహ మూర్తి, మల్లికార్జున ప్రసాద్ , రవిశంకర్ రెడ్డి, తిరుచానూరు పంచాయతీ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎన్.సి.సి. రిక్రూట్మెంట్



గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల (ఏ.ఎన్.ఆర్.) లో శుక్రవారం రోజున ఎన్.సి.సి.లో చేరుటకు సంబంధించిన ఎంపిక ప్రక్రియను 16 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సన్నార్ సింగ్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ ఎంపికలో 21 విద్యార్థులు 12 విద్యార్థినీలను ఎంపిక చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.సి.సి.లో చేరు విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటుగా వారికి నేషన్ బిల్డింగ్, క్రమశిక్షణ మరియు నేషన్ ఇంటిగ్రేషన్ లతో పాటు మూడు సంవత్సరాలు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చి భావిభారత పౌరులుగా తయారు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి. అధికారి లెఫ్టనెంట్ ఎం.డి. సలీం తదితరులు పాల్గొని ఎంపిక అయిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## ప్రజాభిప్రాయ సేకరణను నిరసిస్తూ.. గుడివాడ సీపీఎం నాయకుల కార్యక్రమం..



గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :ఈ రోజు రాష్ట్ర మొత్తం మీద విద్యుత్ సంస్థ ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారు. విద్యుత్ సంస్థలు 8114 కోట్లు ట్రూ అప్ చార్జీల పేరుతో, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల మీద ఆదనపు భారాలు మోప టానికి ప్రయత్నాలు చేస్తున్నారు.. దీనికి నిరసనగా ఈరోజు గుడివాడ పట్టణం సిపిఎం ఆధ్వర్యంలో ఏలూరు రోడ్ లోని సబ్ స్టేషన్ దగ్గర నిరసన తెలియజేశారు. గత ప్రభుత్వం చేసిన పనినే తెలుగుదేశం కూటమి కూడా చేయటం దారుణమని ట్రూ అప్ చార్జీలను, సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, టౌన్ కమిటీ సభ్యులు పీ రజిని, ఆర్ కొండ, గూడపాటి గోపాలు, సీనియర్ నాయకుడు ఎల్ సురేంద్ర, శేషయ్య, కోరుమిల్లి వెంకటేశ్వరరావు, పి ప్రభుదాసు, పి వీరమ్మ, కొమ్ముల సురేషు, వైవి సుబ్బారావు, కే సురేష్, కిరణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) : స్థానిక వీ.కే.ఆర్, ఏ.యన్.బి అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో శుక్రువారం రోజున కళాశాలలో 2024 -2025 వ సంవత్సరపు బీ.టెక్ మరియు యం.బి.ఎ మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. విద్యార్థులు "ఫ్రెషర్స్ డే" ని ఆనందోల్లాసాలతో జూనియర్లు సీనియర్లతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥ ఎస్.హెచ్.వి.ప్రసాదరావు మాట్లాడుతూ మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు చదువులో ఆదర్శంగా ఉండడమే గాక విద్యాపరంగా జూనియర్లకు సహాయ సహకారాలు అందించడంలో యెల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించడంతో పాటు ప్రతి విద్యార్థి ప్రాంగణ ఎంపికల్లో మంచి ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారన్నారు. కళాశాల అటానమస్ హోదా పొందడం పట్ల మొదటి సంవత్సరం విద్యార్థులు హర్షం వ్యక్తపరిచారు. అకడమిక్ డైరెక్టర్ బి. కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులకు యూనివర్సిటీ పాఠ్యాంశాలతో పాటు వారి వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందేలా పర్సనాలిటీ డెవలప్ మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, రియల్ కేస్ స్టడీస్, ఇండస్ట్రియల్ టూర్స్, సాఫ్ట్ స్కిల్స్ మొదలగు వాటిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. సీనియర్ విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను జూనియర్లతో పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డీన్స్, విభాగాధిపతులు, ప్లేస్మెంట్ ఆఫీసర్, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యారావుకు చిరు సత్కారం..



కాకినాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) : చేయూత స్వఛంద సంస్థ అధ్యక్షులు యమ్.రవికుమార్ కార్యదర్శి అలీము, సురభిశారద విశ్రాంత పోస్ట్ మాస్టర్, సంఘ సేవకులు, అలాయి డాక్టర్ తురగా సూర్యారావుకు చిరుసత్కారం చేశారు. చేయూత సంస్థలో భాగం అవుతానని సూర్యారావు వెల్లడించారు. సంస్థ చేస్తున్న కార్యక్రమాలు తనకు స్ఫూర్తి అని అన్నారు. మునుముందు చేయూత లో భాగస్వామి అవుతానని సంస్థతో కలిసి ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమింపబడిన డా. నూకసాని బాలాజీ యాదవ్ ను కలిసి అభినందనలు తెలుపుతున్న అఖిల భారత యాదవ మహాసభ జోనల్ అధ్యక్షులు పట్టెబోయిన మాల కొండయ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డక ఆంజనేయ మూర్తి యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ మరియు యాదవ ప్రముఖులు ద్రవిడ దేశం కృష్ణారావు

-విజయవాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) :



## ఆల్ ఇండియా కరాటే పోటీలలో పతకాలు సాధించిన గౌతమ్ స్కూల్ విద్యార్థులు..




గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) : ఆల్ ఇండియా మవాతిక షిటోరియో కరాటే ఛాంపియన్ షిప్ నందు పతకాలు సాధించిన డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు.. అక్టోబర్ 6వ తేదిన చెన్నై లోని ఐ.సి.ఎఫ్ హైయర్ సెకండరీ స్కూల్ ఇండోర్ ఆడిటోరియం, అన్నా నగర్ నందు ఆల్ ఇండియా మవాతిక షిటోరియో కరాటే ఛాంపియన్ షిప్ -2024 జరిగినవి. అందులో గుడివాడకు చెందిన డా॥ కె.కె. ఆర్స్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనమైన ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ పి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. 14 సంవత్సరముల లోపు బాలురు వ్యక్తిగత కటా విభాగములో బి.మంజునాథ్, బి. లక్ష్మీసాయి చరణ్, టి.నాగ శాన్వి, బి.చాతుర్య, కె.దేవి ప్రియ, జె. తీక్ష్మిక, బి. జశ్వంత్, కె. వేదశ్రీ లు పతకాలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులను మరియు కోచ్ ఎన్. వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

## మానవతా సేవా సంస్థ, గుడివాడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) : ఈనెల 20వ తేదీ (ఆదివారం) ఉదయం 9 గంటలకు గుడివాడలోని మరీదు వారి వీధి డాక్టర్ గౌత లచ్చన్న గారివిగ్రహం వద్ద జానీ గారి బిల్డింగ్ నందు ఉచిత వైద్య శిబిరము నిర్వహించనున్నారు. గుడివాడ ప్రముఖులు మరీదు కృష్ణమోహన్ జ్ఞాపకార్ధము.. వారి కుటుంబ సభ్యుల సహకారముతో గుడివాడ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ మెగా వైద్య ఉచిత శిబిరము నిర్వహించనున్నారు. విజయవాడ అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వారి చేత ఈ ఉచిత వైద్య శిబిరము నందు కార్డియాలజీ న్యూరాలజీ జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్స్ గైనకాలజీ పీడియాట్రిక్స్ మొదలగు విభాగముల నిపుణులైన వైద్యుల చేత ఈ మెడికల్ క్యాంపు నిర్వహించబడును మరియు లైన్స్ క్లబ్ గుడివాడ వారి చేత ఉచితముగా కంటి పరీక్షలుచేసి శుక్లాల ఆపరేషన్ ఉచితంగా చేయబడును. మెడికల్ క్యాంపు కోఆర్డినేటర్ గా గుడివాడ మానవతా సంస్థకోశాధికారి ఘంటా చంద్రశేఖర్ వ్యవహరిస్తున్నారు. ఈ వైద్య శిబిరానికి ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు దండమూడి జయలక్ష్మి మరియు గుడివాడ మానవతా చైర్మన్ పిన్నమ్మనేని వేణుగోపాల్ సలహాదారులుగా వ్యవహరిస్తున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు అన్నపరెడ్డి గోపిరెడ్డి మరియు కార్యదర్శి నందమూరి పద్మజ లు పాల్గోనున్నారు.

## 20న జిల్లా ఖోఖో జట్ల ఎంపికలు..

గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణాజిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల 20న జిల్లా జూనియర్ బాలబాలికల ఖోఖో జట్ల ఎంపికలు గుడివాడ ఎస్పిఎస్ మున్సిపల్ హైస్కూలు లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మడకా ప్రసాద్, ఎంవి సత్యప్రసాద్ లు తెలియజేశారు. పాల్గొనే క్రీడాకారులు 1.11.2006 తరువాత జన్మించిన వారై ఉండాలనీ క్రీడాకారుల ఎత్తు బరువు వయస్సు కలిగి 250 పాయింట్లకు మించి ఉండకూడదని ఈ సందర్భంగా తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 20వ తేదీ మధ్యాహ్నం 2గం॥లకు ఆధార్, వయస్సు ధృవీకరణ పత్రాలతో ఎంపికకు హాజరు కావాలనీ మడకా ప్రసాద్ కోరారు.

## విద్యార్థి చదువుకు చేయూత



శంఖవరం,అక్టోబరు 18 (వార్తాప్రభ) : విద్యార్థి అయిన తన కుమారుని జన్మదినం వేడుకలకు అయ్యే వ్యయాన్ని మరో విద్యార్థి చదువుకు బహుమతిగా ఇవ్వాలి అనుకున్నాడు ఆ తండ్రి. అంతే తన కుమారుని జన్మదిన వేడుకలను తక్కువ వ్యయంతో సాదా సీదాగా జరిపించాడు. రూ.10,000 లను మరో విద్యార్థినికి విరాళంగా అందించాడు. జన్మతః కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంనకు చెందిన గాది కొండబాబు శంఖవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని ప్రయోజకుడై వ్యాపార రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డారు. ఇటీవల తన కుమారుడు సాయి వెంకట శ్రీ అభినవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అయితే ఈ వేడుకలకు ఆయన ఓ సామాజిక ప్రయోజనం చేకూర్చారు. తన బాల్య మిత్రుడైన మైనం రామకృష్ణ కుమార్తె చక్రదర్శిని చదువుకు రూ. 10,000 లను బహుమతిగా అందించారు.ఈ ఆర్థిక సహాయాన్ని గాది కొండబాబు శంఖవరంలోని తన స్నేహితులు దాసరి శ్రీనివాసరావు, కుసుమంచి లక్ష్మణరావు,శంఖవరం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బొండా జగదీష్ లకు నగదు బదిలీ ద్వారా పంపించారు. గత ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా తన స్నేహితుడి కుమార్తెకు చదువుకు తన వంతు సాయం చేసి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు హైదరాబాదీ వాసి గాది కొండబాబు. ఈ విధంగా తన కుమారుడు జన్మదిన వేడుకలను ఓ సామాజిక ప్రయోజనంగా మార్చి పదురుగురికీ ఆదర్శంగా నిలిచారు గాది కొండబాబు. ఈ రూ. 10,000 లను అందుకున్న బొండా జగదీష్,దాసరి శ్రీనివాసరావు, కుసుమంచి లక్ష్మణరావు మీడియాతో మాట్లాడుతూ మొత్తం సొమ్మును చక్రదర్శిని, ఆమె తండ్రికి అందిస్తాం అన్నారు. భవిష్యత్తులో శంఖవరం ప్రజలకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేయాలని తమ మిత్రుడైన గాది కొండబాబుకు విన్నవించామని వారు పేర్కొన్నారు.



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల తో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్

-బాపట్ల,అక్టోబరు 18 (వార్తాప్రభ) :

## గుడివాడ నియోజకవర్గ అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి : కూటమి పార్టీల నేతలు

- గుడివాడ రూరల్ మండలంలో నిర్వహించిన పల్లె పండుగ లో
- రూ. 46 లక్షలతో సి.సి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నేతలు..



గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) : గుడివాడ అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్ని విధాలుగా కష్టపడుతున్నారని.. ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు నెలల వ్యవధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం గొప్ప విషయమని జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ లు అన్నారు. గుడివాడ రూరల్ మండలంలోని రామనపూడి, తట్టివర్రు గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలతో కలిసి శ్రీకాంత్, మురళీ, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని) లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.21 లక్షల నిధులతో రామనపూడిలో, రూ.25 లక్షల నిధులతో తట్టివర్రు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకాంత్, మురళీ, రామకృష్ణ లు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం కేవలం సంక్షేమానికి పరిమితం అయితే.. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ప్రాధాన్యత ఇస్తుందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా గుడివాడలో 20 ఏళ్లుగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగకపోవడం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చక్కటి విజన్ ఉన్న వెనిగండ్ల రాము ఎమ్మెల్యేగా రావడం ప్రజల అదృష్టమని.. ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు నెలల వ్యవధిలోనే గుడివాడ రూరల్ మండలంలో 10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు నిర్వహిస్తుండడం గొప్ప విషయమని నాయకులు కొనియాడారు. పల్లె పండుగ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, రామనపూడి సర్పంచ్ మీగడ ప్రేమ్ కుమార్, తట్టివర్రు సర్పంచ్ నిర్మల కుమారి, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గుంటూరు గజేంద్ర, తాసిల్దార్ కోటేశ్వరరావు, ఎండిఓ విష్ణు ప్రసాద్, పంచాయితీ డి.ఈ. రవి, ఏ.ఈ. పి.ఆర్. సూరిబాబు ఆర్డబ్ల్యుఎస్ అట్లూరి వెంకటేశ్వరావు, రామనపూడి గ్రామ టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, రంగయ్య, అశోక్, తట్టివర్రు గ్రామ టిడిపి నాయకులు కైలా కాళిదాసు, కైలా రంజిత్ కుమార్, సాంబశివరావు రవికిరణ్, ఫణి, వెంకటేశ్వరరావు, దుర్గ, బట్టు రవికిరణ్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జేసీఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యం లో.. ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన



గుడివాడ,అక్టోబరు 18 (వార్తాప్రభ) : స్థానిక సత్యనారాయణపురంలోని సిద్దార్థా ఇంగ్లీషు మీడియం స్కూలులో జెసిఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యాన జోన్ ప్రాజెక్ట్ అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ కో-ఆర్డినేటర్ సనకా సుబ్బారావు మాట్లాడుతూ ఆహార పదార్థాల వినియోగంపై తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కలిగించాలన్నారు. ఆహారపదార్థాలను సరిపడినంత మేరకే ఉపయోగించుకోవాలనీ.. అనవసరపు వృధాను తగ్గించాలన్నారు. ఎంతో కష్టపడి రైతన్న పండిస్తున్న ధాన్యాలు ఇతరత్రా వాటిని క్రమశిక్షణతో వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ ఉరిటి రామారావు, ట్రస్ట్ చైర్మన్ చోడవరపు విజయకుమార్, భారత్ వికాస్ పరిషత్ ఉపాధ్యక్షులు కొణిజేటి శ్రీనివాసరావు, జెసిఐ సీనియర్ సభ్యులు కూరాళ్ళ రాజేష్ మాధవ్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన కొల్లేరు నేత రామరాజు



ఏలూరు,అక్టోబరు 18 (వార్తాప్రభ) : జగన్ హయాంలోనే కొల్లేరు పరివాహక ప్రాంతంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, కొల్లేరు ముంపునకు గురికాకుండా నాడు అధికారులతో సర్వే చేయించి చర్యలు తీసుకున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొల్లేరు నేత మోరు రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం తాడేపల్లి లోని జగన్ క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి కొల్లేరు నేత మోరు రామరాజు ఆయన కుమారుడు విజయ్ పుష్పగుచ్చాలు అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. పదవులు ఆశించకుండా పార్టీ పట్ల అంకిత భావంతో రామరాజు చేస్తున్న కృషిని జగన్ అభినందించారు. ఈసందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ కొల్లేరు ప్రాంత ప్రజల మంచి చెడ్డలను అడిగి తెలుసుకున్నారు. రామరాజు జగన్ తో మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత ప్రజల నిరక్షరాస్యత, అమాయక త్వాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ వరద ముంపు సాకుతో కొల్లేరు ప్రాంతాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దిగువ కాంటూర్లో ఆక్రమణలకు, దౌర్జన్యాలకు అంతులేకుండా పోయిందన్నారు. కొల్లేరు ప్రాంతాన్ని సందర్శించాలని ఆయన ఆహ్వానం పలికారు. అందుకు జగన్ అంగీకరించి త్వరలోనే తాను వస్తానని హామీ ఇచ్చారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న అయిదేళ్ళల్లో ప్రభుత్వ పాఠశాలల తోపాటు వైద్యశాలల బాగోగుల కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలుచేసిన నాడు - నేడు పథకం ప్రశంసనీయమని రామరాజు

## దేశానికి నిజమైన స్వాతంత్ర్యం పేదరిక నిర్మూలన

- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



హైదరాబాద్,అక్టోబరు 18 (వార్తాప్రభ) : ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవ సందర్భంగా ప్రభుత్వాల కు విన్నపం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశం లో జనాభాలోసగం కంటే కూడా అత్యధిక పేదరికం కలిగిన దేశం మన భారతదేశం. పేదరికం పోవాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. పేదరికం పోవా లంటే నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలి. చదువుకున్న విద్యార్థు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. సమాజంలో అసమానతలు పోవాలి. పేదరికం పోవాలంటే పేదలకు వెనుకబడిన వర్గాలకు వ్యాపార రంగంలో పెట్టుబడులు అందించాలి. ప్రభుత్వాలు పేదరికం పోవాలంటే పేదలు ధనికుల మధ్య తేడాలు పోవాలి. అందరికీ గౌరవం దక్కాలి. ప్రభుత్వాలు పేదల పట్ల చిత్తశుద్ధితో అనేక పథకాలు ఆవిష్కరించి పేదల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

In the Court of
The Principal Civil Judge
(Junior Division) At Vijayawada
O.S. No. 1160/2023
Between :-
State Bank of India,
Rep. by its Chief Manager,
Retail Assets Central Processing Center,
RACPC II Gayatri Nagar, Vijayawada
... Plaintiff
And
D1 : Seelam Rakesh, S/o. Durga Prasad, R/o. D.No. 43-78-21, Block No. 78, Krishna Hotel Center, Ajithsingh Nagar Vijayawada-15
D2 : Seelam Radha, W/o. Durga Prasad, R/o. D.No. 43-78-21, Block No. 78, Krishna Hotel Center, Ajithsingh Nagar Vijayawada-15
... Defendents 1 & 2

పై నెంబరు దావాను వాది, బ్యాంక్ వారు, బ్యాంక్ వారికి రావలసిన బాకీని రాబట్టుకొనె నిమిత్తం దాఖలు చేసుకొని యున్నారు. సదరు దావాలో 1,2 ప్రతివాదులకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనని కారణంగా కోర్టు వారు ఈ పబ్లికేషన్ను ఆర్డర్ చేయుచూ ది. 22-10-2024 తేదిన ఉదయం గం. 10-30 ని.లకు 1, 2 ప్రతివాదులు స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై అక్షేపణలు వున్న యెడల తెల్పుకొనవలెను.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సం. M. Koti Nagaiah
Advocate for Plaintiff
Krishna Lanka, Vijayawada-13.
Cell : 9866561358
18-10-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188